# కమనీయం... శివ కళ్యాణం



- వైభవంగా ఆది దంపతుల లగ్గం
- కళ్యాణానికి భారీగా తరలి వచ్చిన భక్తులు

16లో




కరీంనగర్ **వార్త**

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07, మార్చి 2026 | 16 పేజీలు




## బీర్‌పూర్

# నిరీక్షణ

గణపతి "ఘర్ వాపసి"..
పుట్టిన గడ్డ పిలుస్తోంది..

## మా లక్ష్మణరావు వస్తున్నాడు..

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లాలో బీర్ పూర్ మండలం గ్రామం పేరు ఏ నోట విన్న ఇప్పుడు అదే మాట. దేశం అంతా ఇప్పుడు బీర్ పూర్ గ్రామం వైపు చూస్తుంది. ఎందుకంటే మావోయిస్టు మాజీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ లక్ష్మణరావు (గణపతి) పుట్టినగడ్డ అది. బీర్ పూర్ బిడ్డ ప్రపంచ విప్లవ గడ్డ. ప్రపంచ పటంలో బీర్ పూర్. ఆ గ్రామం ఆశ ..ఆ నేత శ్వాస. విప్లవ పథం నుండి విశ్రాంతి దాకా లక్ష్మణరావు (గణపతి) ప్రస్థానంలో ఇది చివరి అధ్యాయమా? దళపతి జాడ జనాల వేట వరుస కథనాలతో బీర్‌పూర్ గ్రామస్తుల తీరని నిరీక్ష! ప్రపంచం బీర్ పూర్ గ్రామం వైపు చూస్తోంది ఒక ఉద్యమ శిఖరం తన స్వస్థలానికి చేరుకుంటున్న వేళ.. ప్రత్యేక కథనం!



- కళ్ళల్లో ఆశలు.. గుండెల్లో ఆవేదన.!
- అలసిన హృదయాల ఆశల జాతర..
- దళపతిని చూసేందుకు ఊరంతా ఒకటైన వేళ..!
- బీర్ పూర్ బిడ్డ ప్రపంచ విప్లవ గడ్డ ... ప్రపంచ పటంలో బీర్ పూర్..
- పుట్టిన ఊరి పిలుపు దళపతి అడుగుల చప్పుడు ఎక్కడ..?
- ఆ గ్రామం ఆశ.. ఆ నేత శ్వాస.. ఈ నిరీక్షణకు ఫలమెప్పుడు.
- మా ఊరి బిడ్డ మళ్లీ వస్తాడా అని ఎదురుచూస్తున్న గ్రామ ప్రజలు...

2లో



## ఐఏఎస్‌కు ఎంపికైన సింగరేణి కార్మికుని కూతురు

### దేశంలో 55వ ర్యాంక్ సాధించిన గుడెల్లి సృజన

రామగిరి ప్రభాత వార్త పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గుడెల్లి సృజన భారత అత్యున్నత సివిల్ సర్వీసుల్లో ఒకటైన ఐఏఎస్‌కు ఎంపికై జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. రామగుండం ఆర్ జి 3 ఓసిపి 1 జనరల్ అసిస్టెంట్ సింగరేణి ఉద్యోగి కుటుంబానికి చెందిన గుడెల్లి రాజేశం-రాణి దంపతుల కుమార్తె సృజన తన కృషి, పట్టుదలతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు. 2025 ఆగస్టులో నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) రాతపరీక్షలో సృజన అర్హత సాధించారు. అనంతరం 2026 ఫిబ్రవరి 27న నిర్వహించిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూలు)లో కూడా ప్రతిభ కనబరిచి, దేశవ్యాప్తంగా ఎంపికైన 958 మంది అభ్యర్థుల తుది జాబితాలో 55వ ర్యాంక్ సాధించారు. ఈ ర్యాంక్‌తో ఆమె భారత పరిపాలనా సేవ (ఐఏఎస్)లో నియామకానికి అర్హత పొందారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను

# సక్సెస్ చేద్దాం

2లో



### జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం..
### అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రధాన లక్ష్యం : మంత్రి తుమ్మల

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని,మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# బీర్‌పూర్ నిరీక్షణ..!

మొదటిపేజీ తరువాయి

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లాలో బీర్ పూర్ మండలం గ్రామం పేరు ఏ నోట విన్న ఇప్పుడు అదే మాట. దేశం అంతా ఇప్పుడు బీర్ పూర్ గ్రామం వైపు చూస్తుంది. ఎందుకంటే మావోయిస్టు మాజీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ లక్ష్మణరావు (గణపతి) పుట్టినగడ్డ అది. బీర్ పూర్ బిడ్డ ప్రపంచ విప్లవ గడ్డ. ప్రపంచ పటంలో బీర్ పూర్. ఆ గ్రామం ఆశ ..ఆ నేత శ్వాస. విప్లవ పథం నుండి విశ్రాంతి దాకా లక్ష్మణరావు (గణపతి) ప్రస్థానంలో ఇది చివరి అధ్యాయమా? దళపతి జాడ జనాల వేట వరుస కథనాలతో బీర్‌పూర్ గ్రామస్తుల తీరని నిరీక్ష! ప్రపంచం బీర్ పూర్ గ్రామం వైపు చూస్తోంది ఒక ఉద్యమ శిఖరం తన స్వస్థలానికి చేరుకుంటున్న వేళ..ప్రత్యేక కథనం! “దశాబ్దాల పోరాటం.. వేలాది మైళ్ల ప్రయాణం.. అలసిన దేహం.. కళ్లముందు కదలాడుతున్న కన్నతల్లి జ్ఞాపకం. ఆయుధమే ప్రాణంగా బతికిన ఆ యోధుడు, ఇప్పుడు తన పుట్టిన గడ్డపై తుది శ్వాస విడవాలని కోరుకుంటున్నారా? బీర్‌పూర్ బిడ్డ లక్ష్మణరావు లొంగుబాటు వార్తలపై ప్రత్యేక విశ్లేషణ...“ఆ ఊరి గాలిలో ఒక రకమైన నిశ్శబ్దం.. ఆ నిశ్శబ్దంలో ఎంతో ఉత్కంఠ. దశాబ్దాలుగా అడవి తల్లి గర్భంలో దాగి, దేశవ్యాప్త విప్లవ ఉద్యమాలను శాసించిన ఒక అగ్రనేత, ఇప్పుడు తన పుట్టిన గడ్డపై అడుగుపెట్టబోతున్నారా? తుపాకీ పట్టిన చేతులు ఇప్పుడు ఆత్మీయుల హారతులు అందుకోనున్నాయా? మావోయిస్ట్ పార్టీ మాజీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు (70+), అలియాస్ గణపతి లొంగుబాటు వార్తలతో ఇప్పుడు జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ (మండలం)గ్రామం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

### ఉపాధ్యాయుడి నుండి ఉద్యమ నేత దాకా..

జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన లక్ష్మణరావు, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. సమాజంలో ఉన్న అసమానతలు, పేదరికం ఆయనను ఆలోచింపజేశాయి. 70వ దశకంలో మొదలైన జగిత్యాల జైత్రయాత్ర ప్రభావంతో ఆయన అడవి బాట పట్టారు. కొండపల్లి సీతారామయ్య స్థాపించిన పీపుల్స్ వార్ గ్రూపులో చేరి, అనతికాలంలోనే తన మేధస్సుతో, వ్యూహరచనతో అగ్రనేతగా ఎదిగారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘ నాయకత్వం 2004లో పీపుల్స్ వార్ మరియు ఎంసీసీఐ (ఎంసిసిఐ) విలీనమై సిపిఐ (మావోయిస్ట్) పార్టీ ఏర్పడటంలో గణపతి కీలక పాత్ర పోషించారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు ఆ పార్టీకి జనరల్ సెక్రటరీగా వ్యవహరించి, భారత ప్రభుత్వానికే అతిపెద్ద అంతర్గత భద్రతా సవాలుగా నిలిచారు. గెరిల్లా యుద్ధతంత్రంలో ఆయన ఆరితేరిన మేధావిగా పేరుగాంచారు.

### అలసిన దేహం.. తీరని ఆశ

గత కొన్నేళ్లుగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో (కీళ్ల నొప్పులు, మధుమేహం) బాధపడుతున్న గణపతి, పార్టీ బాధ్యతల నుండి తప్పుకున్నారు. ఇప్పుడు ఆయన వయస్సు పైబడటం, ఆరోగ్యం సహకరించక పోవడంతో తన చివరి రోజులను సొంత ఊరిలో, తన వాళ్ల మధ్య గడపాలని ఆశిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

### బీర్‌పూర్ నిరీక్షణ: “లక్ష్మణరావు.. మా ఊరి వెలుగు“

బీర్‌పూర్ గ్రామస్తులకు ఆయన కేవలం ఒక నక్సలైట్ నాయకుడు మాత్రమే కాదు, వారి ఊరి గర్వం. “పేద ప్రజల ఆశాజ్యోతి.. దళపతి ఓ గణపతి నీ జాడ ఎక్క?“ అంటూ గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. మండలం,ఊరంతా నిరీక్షణ అలసిన హృదయాలతో, చిగురించే ఆశలతో అతని చూపుకై గ్రామస్తులు వేచి చూస్తున్నారు. హారతి: దశాబ్దాల తర్వాత తన ఇంటికి తిరిగి రాబోతున్న బిడ్డకు హారతి ఇచ్చి స్వాగతం పలికేందుకు ఊరంతా సిద్ధమవుతోంది.

### తెలంగాణ గడ్డపై లొంగుబాటు?

ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు ఎవరు తెలపట్లేదు కొందరు దేశం దాటి వేరే దేశంలో ఉన్నారని మరికొందరు ఇప్పటికే ఢిల్లీలో లొంగిపోయారని ఇంకొందరు నేపాల్ లో ఉన్నారని ఛత్తీస్‌గఢ్ లేదా మహారాష్ట్ర అడవుల్లో ఉన్నట్లు భావిస్తున్న గణపతి, ఢిల్లీలో తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

### ప్రభుత్వ వైఖరి:

అనారోగ్యం దృష్ట్యా మానవీయ కోణంలో ఆయనకు సరైన వైద్యం, గౌరవ ప్రదమైన జీవితం కల్పిస్తామని ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. చివరి మజిలీ: ఉద్యమ ఊపిరిగా నిలిచిన గణపతి లొంగుబాటు అనేది ఒక విప్లవ శకానికి ముగింపుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు ప్రభుత్వాలను గడగడలాడించిన ఆ విప్లవ సేనాని, ఇప్పుడు నిశ్శబ్దంగా తన సొంత గూటికి చేరుకోవాలని అనుకోవడం కాలం చేసిన విచిత్రమైన మలుపు. బీర్‌పూర్ గ్రామస్తుల నిరీక్షణ ఫలించి, లక్ష్మణరావు మళ్ళీ తన పుట్టిన గడ్డపై అడుగు పెడతారో లేదో చూడాలి. లేదా ఎవరు ఊహించని విధంగా లక్ష్మణరావు (గణపతి) అనే పేరు చరిత్రలో సుభాష్ చంద్రబోస్ పేరు లాగా నిలుస్తుందా ఎక్కడ ఉన్నారు ఎక్కడ చనిపోయారు బ్రతికి ఉన్నారా లేదా ఎలాంటి వివరాలు లేకుండా చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు సుభాష్ చంద్రబోస్ అతనిలాగే విప్లవ శ్వాస ఊపిరిగా నిలిచిన లక్ష్మణరావు (గణపతి) లొంగిపోవడనికి ఇష్టపడడని ఉద్యమ ఊపిరిగా ఉన్న నాయకుడు ఉద్యమమే ప్రాణంగా బతికిన వారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు ఎవరికి అంతు పట్టని మిస్టరీగా ఎవరికి వారు గ్రామాలలో చర్చించుకోవడం కనిపిస్తుంది.





# 99 రోజుల కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 99 రోజుల కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా యంత్రంగం అనే ఏర్పాట్లు చేసి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల ప్రోగ్రాం సన్నాహక కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని అన్నారు. ప్రతి అధికారికి నిర్దిష్టంగా బాధ్యతలు అప్పగించామన్నారు. సర్పంచ్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించి 99 రోజుల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమం తర్వాత ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించే దిశగా పెద్దపల్లి జిల్లాలో కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా పెద్దపెల్లి జిల్లాలో అవసరమైన చర్యలు మంత్రివర్యుల సూచనలు ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## ఐఏఎస్‌కు ఎంపికైన

# సింగరేణి కార్మికుని కూతురు

మొదటిపేజీ తరువాయి



సృజన గతంలో కూడా పోటీ పరీక్షల్లో తన ప్రతిభను నిరూపించారు. తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో 55 మార్కులతో 35వ ర్యాంక్ సాధించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. ఇక ఇప్పుడు ఐఏఎస్‌లో ఎంపిక కావడం ద్వారా మరో గొప్ప విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన సృజన తండ్రి ఉద్యోగ రీత్యా సెంటిమరికాలనిలో ఎస్ టీ టూ 1193 క్వార్టర్ లో నివాసం ఉంటున్నారు. చిన్న తనం నుంచి చదువుల్లో ముందుండి సెంటినరీ కాలనీలోని వాణి ఇంగ్లీష్ మీడియం స్కూళ్లో ఎల్ కేజీ నుంచి పదవ తరగతి వరకు చదివింది. ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య హైదరాబాద్ లో మంథని జేఎన్టీయూ లో ఇంజనీరింగ్ సీ ఎస్ ఈ పూర్తి చేసి డిల్లీ ఐపిఎస్ అకాడమీ లో కోచింగ్ తీసుకుంది. ఈ విజయంతో పన్నూరు గ్రామంతో పాటు పెద్దపల్లి జిల్లాకు కూడా మంచి పేరు తీసుకొచ్చారు. ఆమె సాధించిన విజయం గ్రామీణ ప్రాంత యువతకు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా సృజన ఐఏఎస్ ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు రాజేశం రాణిల ను, మాజీ జెడ్పిటిసి మేదర బోయిన శారద కుమార్ యాదవ్, చేలుకల జవహర్ విజ్జగిరీ భూమన్న, చిందం రమేష్, అల్లం తిరుపతి, చిందం సమ్మన్న, నాగుల శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, తోపాటు గ్రామస్తులు స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సక్సెస్ చేద్దాం

### జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం..

### అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రధాన లక్ష్యం : మంత్రి తుమ్మల

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని,మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.అందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం, రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తరమైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుంద న్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ, ధాన్యాన్ని సేకరించడంలో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారా నికి కృషి చేస్తామన్నారు.సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. దీంతో కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలన్నారు. వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణల లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వర మే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వంరహా వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుం దని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు, ఎమ్మె ల్యేలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# స్నేహితుని వివాహానికి వెళుతూ మృత్యు ఒడిలోకి...

### ఇద్దరు యువకుల దుర్మరణం
### చాకుంటా ఎక్స్ రోడ్డులో రోడ్డు ప్రమాదం
### ఇద్దరు స్నేహితుల మృతితో రుక్మాపూర్‌లో విషాదఛాయలు

చొప్పదండి ప్రభాతవార్త:





ఇద్దరు ప్రాణ స్నేహితులు కలిసి వారి స్నేహితుని వివాహానికి వెళుతుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ఇద్దరు ప్రాణ స్నేహితులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మనుషులను కలిసి వేస్తుంది ఈ మేరకు కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చాకుంట ఎక్స్ రోడ్డు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో తల నుజ్జు నుజ్జు ఐ మృతి చెందారు ఈ మేరకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలుక రాజేశం కుమారుడు చిలుక ప్రదీప్ కుమార్ (24) తాటికొండ ఓ దయ కుమారుడు సాయికిరణ్ (24) లు ఇద్దరు ప్రాణ స్నేహితులు చొప్పదండి మండల పరిధిలోని చాకుంట గ్రామంలోని తన స్నేహితుని వివాహానికి వీరు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనం టిఎస్ 08 ఎఫ్ ఎఫ్ 6269 గల దానిపై చాకుంట చాకుంట గ్రామానికి రుక్మాపూర్ నుండి బయలుదేరారు కరీంనగర్ నుండి ధర్మారం వైపు వెళ్తున్న టిప్పర్ నంబర్ టీఎస్ 15 యు ఏ 1818 గల వాహనం వేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు కింద పడిపోయారు అదే సమయంలో వారి తలలపై నుండి లారీ పోవడంతో ఆ ఇద్దరి స్నేహితుల తలలు నుజ్జు నుజ్జు కావడంతో ఆ ప్రాణ స్నేహితులు ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు స్నేహితుని వివాహానికి వెళుతూ ఇద్దరు మృత్యువాత పడడంతో ఆ రెండు కుటుంబాలలో విషాదఛాయలు నెలకొన్నాయి మృతి చెందిన సంఘటన వద్ద మృతుల బంధువులు చేసిన ఆర్తనాదాలు పలువురిని కంఠతడి పెట్టించాయి బంగారు భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు కంటతడి పెట్టారు సంఘటన స్థలానికి ఎస్సై నరేష్ రెడ్డి చేరుకొని మృతులను పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడు చిలుక ప్రదీప్ కుమార్ తండ్రి చిలుక రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు ఈ సంఘటన జరగడంతో రుక్మాపూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి టిప్పర్ డ్రైవర్ ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సాయవేణి ప్రవీణ్ గా గుర్తించినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. సంతాపం తెలిపిన ఎమ్మెల్యేరుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చిలుక ప్రదీప్ కుమార్ తాటికొండ సాయి కిరణ్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సంతాపాన్ని తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని మంచి భవిష్యత్తు ఉన్న యువకులు మరణం చెందడం కలిసి వేస్తుందని అన్నారు




## మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య కన్నుమూత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య శుక్రవారం ఉదయం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఉదయం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో రాజయ్య తుదిశ్వాస విడిచారు. రాజయ్య మృతి పట్ల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజయ్య మరణం ఆయన కుటుంబానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. రాజయ్య భౌతిక కాయాన్ని మాజీ జెడ్పీటిసిలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, పలువురు సీనియర్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి

చందుర్తి ప్రభాతవార్త:



అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి, చందుర్తి సర్పంచి పులి సత్యం నాయకులు గోట్టే ప్రభాకర్ లు అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన బిజెపి వార్డు సభ్యులు రమేష్ సామాజిక మధ్యమంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం కుల సంఘాలు ఏకతాటిపై వచ్చి ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇవ్వాలని పిలుపునివ్వగా ముందస్తుగా పోలీసులు వార్డు సభ్యున్ని అదుపులోకి తీసుకోని కౌన్సిలింగ్ ఇవ్వగా దీనికి కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసంఅన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పై ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య హాజరయ్యారు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గాజంగి నందయ్యలు ఆలయ నిర్మాణ స్థలంలో భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ద్వేయంగా పనిచేస్తాం

### ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాసంక్షమే ద్వేయంగా పనిచేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసి చందుర్తి లో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వాసుపత్రిలో మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు, కస్తూర్బా పాఠశాలలో కూడ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఇంకా మిగిలిన హామీలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు, నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఆర్టిసి, రేషన్ కార్డుల పంపిణీ తదితర వాటిని అందజేయడం జరిగిందన్నారు, ఎన్నికల ఇచ్చిన మిగిలిన హామీలను గ్యారెంటీలను కూడా అమలు చేస్తామన్నారు, వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంకా ఎక్కడ కేటాయించడం లేదన్నారు, ఈ పాఠశాలకు సరిపడా స్థలం అధికారులు సేకరించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారన్నారు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జూన్ 12వ తేదీ వరకు 99 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిసత్యం, డిఆర్ డి ఓ గీతా, తాసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాధా, డిఎంహెచ్వో రజిత వైద్యాధికారి వేణుమాధవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్, ముకుంద రెడ్డి, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు హాల్టికెట్ పంపిణీ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** ఈనెల 14 తారీకు నుండి జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట విద్యార్థినీ విద్యార్థులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ సమావేశాన్ని పురస్కరించుకొని డిఈవో మాట్లాడుతూ పరీక్షలు రాయబోవు విద్యార్థులకు పలు సూచనలు చేశారు గత సంవత్సరం కూడా హాల్ టికెట్ల పంపిణీ చేసినందున మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించినటువంటి పురాణపేట విద్యార్థులను మరి ఒకసారి ఈ సందర్భంగా గుర్తు చేశారు నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన పలు అంశాలలో విజయం సాధించినటువంటి విద్యార్థులకు డీఈఓ చేతులమీదుగా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఉపాధ్యాయులు రామకృష్ణ కృష్ణయ్య శేఖర్ రమణా చారి విజయలక్ష్మి పద్మ అనిల్ రావు మురళి పాల్గొన్నారు

## దాడిచేసిన వ్యక్తి పై ఎస్ సి, ఎస్ టి కేసు నమోదు

బుగ్గారం ప్రభాతవార్త :

బుగ్గారం చిన్నాపూర్ గ్రామంలో జరిగిన దాడి కులం పేరుతో దూషించిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చెప్పిన వివరాల ప్రకారం ఈనెల 5 న మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో చిన్నాపూర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద గ్రామానికి చెందిన దమ్మ తిరుపతిపై అదే గ్రామానికి చెందిన గట్టు గంగారం కొడుకు తిరుపతి పైదాడి చేశాడని దమ్మ లక్షి ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, గట్టు గంగారం అనే వ్యక్తి కొడుకు అయిన దమ్మ తిరుపతి పై దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ అవమానించినట్లుతరువాత గట్టు గంగారం అతని తమ్ముడు గట్టు గంగాధర్, అతని కుమారుడు గట్టు గణేష్ లతో కలిసి గ్రామ పొలిమేరలోని ఒక రేకుల షెడ్ వద్ద మళ్ళీ దాడి చేసి, గాయపరిచినట్లు ఫిర్యాదులో తెలిపింది. అనంతరం నిందితులు తిరుపతిని బెదిరించినట్లు తల్లి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా ఎస్ సి, ఎస్ టి చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్ ఐ సతీష్ తెలిపారు.

## వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

వెల్గటూర్ ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో జగదేవ్ పేట గ్రామ శివారులో శుక్రవారం వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కొండాపూర్ గ్రామానికి చెందిన బోరకుంట వెంకటేష్, కనుకుంట్ల కళ్యాణ్ ,అను ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి తరలిస్తుండగా అట్టి వ్యక్తుల నుండి నిషేధిత 60 , గ్రాముల గంజాయి దొరికింది అట్టి వ్యక్తుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. యువత ఎలాంటి మత్తు పదార్థాలు గంజాయి ,మాదకద్రవ్య లకు బానిస కాకూడదు, నిషేధిత గంజాయి మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని, గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ పేర్కొన్నారు.

## పెద్దపల్లిలో కోడి పందేల నిర్వాహకుల అరెస్ట్

### తొమ్మిది మంది రిమాండ్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా కోడి పందేలు నిర్వహిస్తున్న తొమ్మిది మందిని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జల్సాలకు అలవాటు పడి పందెం రాయుళ్లుగా మారిన నిందితుల నుంచి ఒక ద్విచక్ర వాహనం, 3 సెల్ ఫోన్లు, 3 పందెం కోళ్లు, 15 కోళ్ల కత్తులు, 14 వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ సహించేది లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ మల్లేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. రిమాండ్‌కు తరలించిన వారిలో కనగర్తికి చెందిన సార్ల అంజి, బ్రాహ్మణపల్లికి చెందిన సంజయ్, అప్పన్న పేట నివాసి బండ శ్రవణ్ కుమార్, రాగినేడుకు చెందిన గుర్రాల శ్రీనివాస్, అప్పన్న పేటకు చెందిన పిడుగు శ్రీనివాస్ ఉన్నారు. వీరితో పాటు పెద్దపల్లి పెద్దమ్మ నగర్‌కు చెందిన సంజయ్, గొల్లపల్లికి చెందిన హరీష్, గుర్రాల తిరుపతి, లచ్చన్నలను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన సామాగ్రిని సీజ్ చేసి నిందితులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక డ్రైవ్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో మార్చి 6 నుండి మార్చి 15 వరకు 10 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమం పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పరిపాలనా సామర్థ్యంపై దృష్టి సారించనుంది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అధ్యాపకులు మరియు విద్యార్థులు అందరూ భాగస్వామ్యం కావాలి" అని తెలిపారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాలలో వివిధ విభాగాల సమన్వయంతో శుభ్రతా కార్యక్రమాలు, రికార్డుల సక్రమ నిర్వహణ, పరిపాలనా విధానాల మెరుగుదల, విద్యార్థులలో అవగాహన పెంపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ప్రిన్సిపల్ గారు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ కలసి పనిచేస్తే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు.

## కేరళ హై స్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక వర్క్ షాప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కేరళ హై స్కూల్, కోరుట్లలో 10వ తరగతి విద్యార్థుల కోసం జ్ఞాపకశక్తి, సానుకూల ఆలోచన, పరీక్షలపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రత్యేక వర్క్‌షాప్ ను కరస్పాండెంట్ ఎం.ఎ. బారి, ప్రిన్సిపాల్ సెలైన్ బారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను సైకాలజిస్ట్ డి. మురళీధర్ విద్యార్థులకు జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకునే పద్ధతులు, సమయ నిర్వహణ, ఒత్తిడిని నియంత్రించే మార్గాలు, సానుకూల ఆలోచనతో లక్ష్యాలను సాధించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆయన విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర సాధన విజయం సాధించడానికి ముఖ్యమని ప్రోత్సహించారు. చివరగా విద్యార్థులతో ప్రశ్నలు-సమాధానాల కార్యక్రమం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

## మంత్రి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కరీంనగర్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.



## ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం

### సీఎం రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాదిగ సమాజానికి దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న న్యాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ,... వర్గీకరణ చట్టం అమలు ద్వారా మాదిగ సమాజానికి విద్యా, ఉద్యోగ అవకాశాల్లో గణనీయమైన పురోగతి సాధ్యమైందన్నారు.మాదిగ జాతికి న్యాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేలంతా కలిసి వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యోగులు ముఖ్యమంత్రికి అభినందనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం సాధనలో ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా తమకు పెద్దన్నలా మార్గనిర్దేశనం చేస్తున్నారని తెలిపారు. తాము పంచపాండవుల్లా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, వీరేశం, శామ్యూల్, కంబంపల్లి సత్యం, లక్ష్మీకాంతం కలిసి పనిచేస్తున్నామని అన్నారు. తమలో ఎవరికి అవకాశం వచ్చినా మాదిగ జాతికి మేలు జరిగేలా కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామని, అందరం ఒక్క తాటిపైకి వచ్చి పోరాడతామని స్పష్టం చేశారు.తాను ఒక సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగానని మంత్రి గుర్తుచేసుకున్నారు. తన తండ్రి హరిజనవాడలో జన్మించి గుమాస్తాగా పనిచేశారని, ఆరుగురు సంతానంలో తాను ఒకడినని చెప్పారు. ఒకటో తేదీన జీతం వస్తేనే ఇంట్లో పూట గడిచే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో పెరిగిన తనలాంటి సామాన్య వ్యక్తిని, కాంగ్రెస్ కార్యకర్తను కేబినెట్‌లో కూర్చోబెట్టినది కాంగ్రెస్ పార్టీ విశాలత అని అన్నారు.వర్గీకరణ చట్టం అమలు కోసం ఎన్నో ఏండ్లుగా ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి అనేక నెలలపాటు ప్రజల అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. వర్గీకరణ ఫలాలు అందరికీ సమానంగా అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే వర్గీకరణ ఫలితంగా 772 మందికి డాక్టర్లు, ఇంజినీర్లుగా అవకాశాలు లభించాయని వెల్లడించారు. గ్రూప్-2లో సుమారు 16 వేల మందికి, గ్రూప్-3లో దాదాపు 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయని తెలిపారు.తన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకుంటూ మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. తన స్వగ్రామం పెద్దపల్లిలో ఒకప్పుడు దొరగడి ఉండేదని, తన నాయనమ్మతో కలిసి అక్కడికి వెళ్లినప్పుడు కొట్టంలోనే అన్నం పెట్టేవారని చెప్పారు. దొరలు తినే దగ్గర తినొద్దని తన నాయనమ్మ చెప్పిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ, అలాంటి అవమానాలు చూసిన వ్యక్తిగా ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు.తాను జీవితంలో ఒకటే పార్టీ, ఒకటే జెండాను నమ్ముకున్నానని మంత్రి అన్నారు. మాదిగ జాతికి చెందిన తన రక్త బంధువులు ఎంతో కష్టపడి అధికారుల అనుమతులు తీసుకుని ఈ కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని, ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.మాదిగ సమాజం మాట ఇస్తే ప్రాణం వదులుకున్నా మాట తప్పదని, కృతజ్ఞత, అభిమానం, వ్యక్తిత్వం కలిగిన కులం మనదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందితో భారీ అభినందన సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.అంబేద్కర్ స్ఫూర్తితో సమాజాభివృద్ధి దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అంబేద్కర్ టవర్ పేరుతో భారీ భవనాలు నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ లోయర్ ట్యాంక్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ శిథిలావస్థలో ఉందని, అక్కడ కనీసం విద్యుత్ కూడా లేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఆ భవనానికి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించానని తెలిపారు.నింబోలి అడ్డ హాస్టల్ రాష్ట్రానికి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ మరియు ఉన్నతాధికారులను అందించిందని మంత్రి గుర్తుచేశారు. నింబోలి అడ్డలోని అంబేద్కర్ భవన్‌ను, అలాగే కాచిగూడలో బాబు జగ్జీవన్ రాం పేరుతో ఉన్న హాస్టల్‌ను పునర్నిర్మిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.




## పలు గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, ఐలాపూర్ గ్రామాలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామ పంచాయితీ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో, పరిసరాలలో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ద్యాగ గంగాధర్ ,వార్డ్ సభ్యులు సంజీవ్, బక్కన్న, నాయకులు చిట్టిబాబు, రవీందర్ రెడ్డి, రశాత్ పాషా,రాజేందర్,కార్యదర్శి నరేష్ , గ్రామ స్థాయి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.మేడిపల్లిలో....

మండలంలోని కొండాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం లోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీరజ,ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి ఎస్ డి. ఇసాక్, ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మి ౖ వార్డు సభ్యులు, డప్పు ప్రేమ్ సాగర్ చెట్టే గంగామల్లయ్య మహిళ సంగం సభ్యులు అంగన్వాడీ టీచర్లు .. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 8సంవత్సరాలనుండి మాజీ ఎంపీటీసీ దంపతులు గుగ్గిళ్ల ప్రియాంక సురేష్ గౌడ్ పెళ్లిరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ఉపయోగపడే ప్యాడ్లు, ఇతర సామాగ్రి అందజేస్తున్నామని అయన పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు మంచిగా రాయాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పల్లి రాణి రాజేష్, ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, మండల విద్యాధికారి నరేషము, ఉపాధ్యాయులు జనార్దన్, రాజ్ గోపాల్, భాస్కర్, వెంకట రత్నం, చంద్ ఖాన్, శైలజ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అకాడమీ లాంగ్ టర్మ్ కోచింగ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల్, మెట్పల్లి, కోరుట్ల పరిసర ప్రాంతంలో మొట్టమొదటి ఐఏఎస్ అకాడమీ లాంగ్ టర్మ్ కోచింగ్ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో వేదిక్ ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు. సివిల్ సర్వీసెస్ కోచింగ్ కొరకు హైదరాబాద్ ఢిల్లీ ప్రాంతాలకు వెళ్లకుండా మన కోరుట్ల పట్టణంలోని లాంగ్ టర్మ్ కోచింగ్ డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఇవ్వడం జరుగుతుందని, డిగ్రీ చదువుతున్న మొదటి, రెండవ, మూడవ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ ఎగ్జామినేషన్ మార్చి 7 తారీఖు 2026 రోజున శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యందు నిర్వహించబడుతుందని ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, ఫౌండర్ అయినటువంటి సాధన తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొనబోయే విద్యార్థులు అందరూ 11 రూపాయలు క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించి మీ యొక్క రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ అయిన వారు మాత్రమే ఎగ్జామినేషన్ రాయడానికి అర్హులన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను ఉమ్మడి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని తెలిపారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు,



కళాశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 1015 రోజుల్లో పరిష్కరించాలని, సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను నిబంధనలకు లోబడి పరిశీలించి సకాలంలో ఆన్ లైన్ లో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ కోదాటి సాయి కిరణ్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట హైస్కూల్లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అందరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్‌లోని ఎంజేబీఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్, నారాయణపూర్, రేగడి మద్దికుంట, కనుకుల, తొగర్రాయి హైస్కూల్‌లలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, శ్రీ ఆంజనేయ ఫౌండేషన్ అధ్యక్షుడు డా. ఆరె సతీష్, దాడి తిరుపతి ఫౌండేషన్ సభ్యులు దేవసాని సన్నీ, గంగిశెట్టి ఆంజనేయులు, రమేష్, ప్రధానోపాధ్యాయులు దూడం సురేష్, శ్రీగిరి తిరుపతి, స్వప్న, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు స్వస్తి చెప్పండి... జీవితానికి స్వాగతం పలకండి

**ఎస్సై దీకొండ రమేష్**

**ఓదెల,ప్రభాతవార్త:**



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డ్రగ్స్ కు స్వస్తి చెప్పండి జీవితానికి స్వాగతం పలకండి అనే అవగాహన కార్యక్రమాన్ని పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోత్కపల్లిలో నిర్వహించినారు. ఈసందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రహిత తెలంగాణ లక్ష్యంగా యువతను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా (డ్రగ్స్ వ్యతిరేక సైనికులు) తీర్చిదిద్దడం అలాగే సమాజంలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై చైతన్య వంతులను చేయడం డ్రగ్స్ వాడకం వల్ల కెరీర్, కుటుంబం మరియు ఆరోగ్యం దెబ్బతింటాయని, చిన్న పొరపాటు వలన జీవితాంతం పశ్చాత్తాపానికి దారితీస్తుందని అవగాహన కల్పించి డ్రగ్స్ వలన జీవితాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు. గ్స్‌కు స్వస్తి చెప్పండి జీవితానికి స్వాగతం పలకండి" అనే నినాదాన్ని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచులు, కార్యదర్శులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ప్రజలకు పారిశ్నుద్ధ్యపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు తీశారు. వందరోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు డాక్టర్లచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో రవీందర్రావు, ఎంఈఓ చెరుకు రాజన్న, సర్పంచులు నల్ల నీరజ సతీష్ రెడ్డి, కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఆకుల సుమన్ గౌడ్, మేడిపల్లి రామ్ రెడ్డి, కాశ అంజలి, ముల్కల శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడొద్దు, లక్ష్యాల వైపు పయనించండి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మరియు మంచిర్యాల జోన్లలో చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలను పోలీసులు ఘనంగా నిర్వహించారు. నేటి సమాజంలో పెరుగుతున్న నేరాలు, యువతలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు భద్రతా పరమైన సూచనలు అందించారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో పిల్లలు ఎలా స్పందించాలో వివరించారు. అలాగే, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలను వివరిస్తూ, యువత తమ లక్ష్యాల వైపు దృష్టి సారించాలని కోరారు. చిన్నారుల భద్రత, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. అనుమానాస్పద సంఘటనలు లేదా డ్రగ్స్ విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు రూ.2లక్షల విరాళం

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ కోకాపేట్‌కు చెందిన బొమ్మవేణి రాజేశ్వర రెడ్డి సౌజన్య దంపతులు రూ.2లక్షల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదానికి రూ.1.82లక్షలు, శాశ్వత అభిషేకానికి రూ.18వేలను సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాత కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం చేయించి, అర్చకుల చేత ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం

**– పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్**

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ పట్టణ పరిధిలో నిర్మాణం జరిగిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని అన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



వరి చంద్రమోహన్ జ్ఞాపకార్థం పోతుగల్ గ్రామములో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొల కృష్ణ, వార్డ్ మెంబర్ జంగా రాజు, జ్యోస్న, సంతోష్, చికోటీమహేష్, కిట్టు, ఆకాశ్, సాయి, ప్రధానో పాధ్యాయులు, పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు సర్పంచ్ ఇఫ్తార్ విందు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ ముస్లిం సోదరులకు శుక్రవారం రాత్రి సర్పంచ్ గన్నెరం వసంత నర్సయ్య ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేశ్, వార్డు సభ్యులు లింగంపెల్లి అనిల్, గొడిసెల రజినీ కాంత్, నాయకులు మిసరగండ్ల అనిల్ , బంగారి రమేష్, బట్టు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగని వీడిసిల ఆగడాలు

## గోదూరులో మద్యం దుకాణానికి వేలం పాట

## పట్టించుకోని అధికారులు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో గ్రామాలలో వీడీసీలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న అధికారులు పట్టించు కోవడం లేదానే ఆరోపణలు మండలంలో వెలువెత్తుతున్నాయి. అందుదుకు నిదర్శనం గత వారం రోజుల క్రితం మండలంలోని గోదూరు గ్రామంలో మద్యం దుకాణానికి వేలం పాటలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మద్యం అమ్మకాలకు వీడిసి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 8.20 లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నట్లు సమాచారం. కాగా ఈ విషయం స్థానిక అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని గ్రామంలో ప్రధాన కూడలి వద్ద జనం గుసగుసలాడుతున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీలా పేరుతో గ్రామాలలో మద్యం దుకాణాలు, పాటు నిత్యవసర వస్తువులైన చికెన్ అమ్మకాలు, కూల్ డ్రింక్ తదితర వస్తువులు సైతం వేలంపాటలు నిర్వహిస్తున్నారు. వేలం పాటలో పొందిన వారు తమ ఇష్టానుసారంగా రేట్లు పెంచి అధిక ధరలకు విక్రయిస్తున్న అడిగే నాధుడు ఉండడు. దీంతో సామాన్యులు నిత్యవసస్తుల కొనుగోలుపై భారం భరించక తప్పడం లేదని బాధలు పడుతున్నారు. మండలంలో దాదాపుగా ప్రతీ గ్రామంలో మద్యం దుకాణాలకు వేలం పాటలు నిర్వహిస్తారు. అలాగే బ్రతుకు తెరువు కోసం కిరాణం షాపు నిర్వహించి అందులో కూల్ డ్రింక్ అమ్మకాలు జరుపుకుంటే గ్రామాభివృద్ధి కమిటీకి ఎంతో కొంత చెల్లించాల్సిందే, లేదంటే ఆ కిరాణం షాపులో ఎలాంటి నిత్యవసవాసులు కొనకూడదంటూ హుకుం జారీ చేస్తారు. గ్రామ అభివృద్ధి



కమిటీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కుల బహిష్కరణ జరిగిన సంఘటనలు ఉన్నాయి. అలాగే గ్రామాలలో చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగించాలన్న గ్రామాభివృద్ధికి మూల్యం చెల్లిస్తేనే చికెన్ సెంటర్ నిర్వాహన జరుగుతుంది లేదంటే వారి వద్ద ఎవరు చికెన్ కొనవద్దంటూ ఆంక్షలు సైతం విధిస్తారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రథమ పౌరుడు సైతం గ్రామ అభివృద్ధి కమిటీ కనుసన్నల్లో మెలగాల్సిందే, చట్ట వ్యతిరేకంగా వేలం పాటలు నిర్వహించిన సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం లేదా నామమాత్రంగా బైండోవర్ చేయడంతో గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు గోదూరు గ్రామ అభివృద్ధి కమిటీపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్య తీసుకుంటారా, లేక నామమాత్రంగా బైండోవర్ చేసి చేతులు దులుపుకుంటారో వేచి చూడాల్సిందే ? ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు కలగజేసుకొని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ పేరట చట్ట వ్యతిరేకంగా వేలం పాటలు నిర్వహిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

# జగిత్యాల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించిన ముత్యంరెడ్డి

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :



మెట్టుపల్లి మినీ స్టేడియంలో శుక్రవారం రోజున జగిత్యాల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు యువత క్రీడలపై దృష్టి సావరించి శారీరక మానసిక ఉల్లాసంతో విద్యార్థులు నిరంతరం చురుకుదనంతో ఉంటారు ఆటలతో మాత్రమే సాధ్యం. నిరంతరం సాధన చేస్తూ, క్రీడల వలన విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు క్రీడలపై ఆసక్తి పెరిగేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లాస్థాయిలో ఎంపిక అయిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. వారు ఈనెల 15 వ తేదీన హనుమకొండలో, తెలంగాణ రాష్ట్ర 3వ రిలే కార్నివల్ ,రాష్ట్రస్థాయి పోటీల కొరకు జిల్లా ఎంపిక ఈ పోటీలో అండర్ 14 నుండి 20 బాల, బాలికలు యువతీ, యువకులకు పోటీలు 100 మీటర్ల పరుగు పందెం 400 మీటర్ల పరుగు పందెం 14 బాయ్స్ అండ్ గర్ల్స్ 60 మీటర్ రన్నింగ్, 600 మీటర్ల రన్నింగ్, ఈ పోటీలను నిర్వహించినాము , 150 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఏలేటి ముత్తయ్య రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు మరిపెల్లి కార్తీక్ , సిహెచ్ రవళి, మధులిక, దిలీప్ , కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# మెట్ పల్లి మున్సిపల్ అభివృద్ధే...

## ధ్యేయంగా పనిచేస్తా

## మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపల్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వచ నాలతో... కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సమక్షంలో మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పాటు పడతానన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ స్పందన పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ గా ఓంకార్ నవీన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని 26 వార్డుల కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కమిషనర్ స్పందన, మున్సిపల్ అధికారులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం దీన్ దయాల్ నగర్ అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సి బి ఈవెంట్ లో భాగంగా సామాజిక వేడుకలు అన్న ప్రసన్న కార్యక్రమం చేయడం జరిగింది. ఏడు నెలల పిల్లల నుండి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు కోడిగుడ్లు, బాల అమృతం పంపిన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 12వ వార్డ్ కౌన్సిలర్ సుమయ్య తభసుం గర్భిణి బాలింతలు, పిల్లలు, పిల్లల తల్లులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ గంగా లక్ష్మి, మాధవి, రజిత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన : ఎంపిడివో సురేష్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిస్కా రానికే ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ అన్నారు. మండలం లోని జగ్గాసాగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, ఏపీఎం అశోక్, ఆర్ఐ ఉమేష్, సర్పంచ్ పుల్ల సాయగౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, ఉపసర్పంచ్ లక్మ చిన్నయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, మహిళ సంఘాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాల విద్యా కమిషనర్ శ్రీమతి అల్లంరాజు దేవసేన, సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ లు డీ ఎస్ ఆర్ రాజేంద్ర సింగ్, బాల భాస్కర్ ల సూచనల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది జాతీయ రహదారి సమీపంలో పెరిగిన గడ్డి మొక్కలు, చెత్తాచెదరాన్ని తొలగించారు. కళాశాల ఆవరణను చీపుర్లు, పారలు, గడ్డ పారలు, బుట్టల సహాయంతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య , వైస్ ప్రిన్సిపాల్ దేవన్న లతో పాటు బోధన, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నీరజ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఆధునిక కోర్టు భవన నిర్మాణంకు భూమి పూజ చేసుకోవడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ మాట్లాడుతూ కోర్టు భవన నిర్మాణం కోసం భూమి పూజను రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు.పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు ను రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని



పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు .50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించుకోవడం జరుగుతుందన్నారు ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి పుష్పలత, రాధిక జైస్వాల్, లక్ష్మణ చారి, ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 15 వార్డులో మున్సిపల్ కార్మికులు చేపట్టిన పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్ కూర భాగ్యలక్ష్మి శుక్రవారం పరి శీలించారు. వార్డులోని ప్రభు త్వ ప్రాథమిక ఆసుపత్రి ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీలోని ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలని , కాలనీలో వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కార్మికులకు తెలిపారు. బోయవాడలోని పవర్ బోరును రిపేర్ చేపించి వార్డు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, కూడా శ్రీధర్ ,గడప ప్రవీణ్,నక్క సతీష్ ఆకునూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి దారం సుశీల ట్రస్ట్ అభినందనలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



తెలుగు పద్యాల పోటీలలో మండల స్థాయిలో అనర్గళంగా ఏకధాటిగా పద్యాలు ఆలపించి ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నారి నక్క ఆరుష్యను దారం సుశీల ట్రస్ట్ బాధ్యులు రఘు రామన్ శుక్రవారం అభినం దించారు.కంది కట్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న ఆరుష్యకు ట్రస్టు ద్వారా మెడల్,మెమొంటో, కథల పుస్తకాలు, బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలోమండల విద్యాధి కారి శ్రీనివాస్ గౌడ్,ప్రధానోపాధ్యాయురాలు రిజ్వానబేగం, ఉపాధ్యాయులు రమేష్, మాధవి,రవీందర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికపై సమీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయములో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల కార్యక్రమ అమలుపై బుధవారం ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమం అమలు తీరును అధికారులు వివరించారు.మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయముతో లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేపాకలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రేపాకలో గ్రామ అంగన్వాడీ కేంద్రములో శుక్రవారం సర్పంచ్ మల్లేశం అధ్యక్షతన ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు చేశారు.చైర్మన్ గా సర్పంచ్ మల్లేశంతో పాటు కమిటీ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్, అంగన్ వాడి టీచర్ రమ,స్వరూప,జయశ్రీ, ఉప సర్పంచ్ మహేష్, తల్లులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మొదటి సమా వేశానికి అధికారులు,సర్పంచులు హాజరయ్యారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో గ్రామాల అభివృద్ధిపై అధికారులకు,సర్పంచులకు మధ్య చర్చ కొనసాగింది.ఈ చర్చలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై,మహిళా సంఘ భవనాలపై గ్రామములో త్రాగునీరు,పైప్ లైన్,మోరి లసమస్యలపై అధికారులు ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన రైతు దీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని పెద్దలింగాపూర్ లో రైతుల పోరాటం శుక్రవారం నాటికీ 25వ రోజుకు చేరుకుంది. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని రైతులు వాపోయారు.మండల రైతులపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహారిస్తుందని ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలోరైతులు కరికె నవీన్ కుమార్, కమటం రవి,గాదె మధు,చంద్రయ్య,అక్కి శ్రీనివాస్,దుమాల అనిత,అంబటి అనిత, అంబటి లక్ష్మి త,పెద్ది లచ్చవ్వ,అంబటి ఎల్లవ్వ,ఈర నరసవ్వ, షేరు అనిత,కరికె సంతోష,కరికె రేఖ పాల్గొన్నారు.

## పట్టణ సిఐగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:





సిరిసిల్ల పట్టణ సీఐగా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జరిగిన సిఐ బదిలీలలో సిఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ హైదరాబాద్ ఆఫీస్కు బదిలీ చేయగా, కామారెడ్డి సిసిఎస్ సి ఐ గా పనిచేస్తున్న శ్రీనివాసు ను పట్టణ సిఐగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్లలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నుల ను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ శుక్రవారం పంపిణీ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా పట్టణంలోని గీతా నగర్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్ పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా పరీక్షలను రాయాలని సూచించారు. మంచి మార్కులు రావడంతో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులకు మంచి పేరు రావడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి మార్కులు విద్యార్థులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు , దార్నం అరుణ , బుర్ర నారాయణ గౌడ్ , కూర భాగ్యలక్ష్మి దేవరాజు , సగల హరిప్రసాద్ , గెంట్యాల శ్యామల శ్రీనివాస్, మంచే రేణుక, ఆడిచర్ల రూప , సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీ ్మనారాయణ , కార్యదర్శి మ్యాన రవి , మాజీ కౌన్సిలర్ సభ్యులు అన్నారం శ్రీనివాస్ గారు, గడ్డం లత భాస్కర్ , షేక్ సికిందర్ , తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టెలు అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన పాడి రైతు కోమటిరెడ్డి సత్యవ్వ స్వామి రెడ్డి దంపతుల కుమార్తె దివ్య వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో ఎం సీసీ రవీందర్ శుక్రవారం పుస్తె మెట్టెలు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ డైరీ అనేక సంక్షేమ పథకాలు రైతుల కోసం ప్రవేశపెడుతున్నట్లు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకట్రాంరెడ్డి,ఎంపీఐ అధ్యక్షులు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బద్దం రవీందర్ రెడ్డి,కార్యదర్శి గంగ చారి తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు ప్రాధాన్యతనివ్వాలి

## -అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకులు మరింత ప్రాధాన్యతనివ్వాలని, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా బ్యాంకింగ్ సేవలు అందాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లతసూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట రుణాలతో పాటు పశుపోషణ,మత్స్య సంపద వంటి అనుబంధ రంగాలకు బ్యాంకులు విస్తృతంగా రుణాలు అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 26 బ్యాంకులు 135 శాఖల ద్వారా రూ.16,910.36 కోట్ల బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నాయని,అందులో అడ్వాన్సులు రూ. 9,979.11 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు.జిల్లాలో క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 143.97 శాతంగా నమోదైందని వివరించారు.జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ. 8,847.86 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ. 5,927.27 కోట్లు సాధించామని తెలిపారు.ప్రాధాన్య రంగాల కింద మంజూరైన రూ. 6,565.70 కోట్లలో,ఒక్క వ్యవసాయ రంగానికే రూ. 5,044.52 కోట్లు



కేటాయించారు అని మహిళలకు రూ.3,316.39 కోట్లు,బలహీన వర్గాలకు రూ. 4,168.71 కోట్ల రుణాలు ,ప్రధాన్ మంత్రి ముద్ర యోజన కింద 39,104 మందికి రూ. 360.70 కోట్లు, పిఎంఈజిపి పథకంలో 72 ప్రాజెక్టులకు రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాలకు పట్టణ ప్రాంతాల్లో లక్ష్యాన్ని మించి రుణాలు అందించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను బ్యాంకర్లు మరింత వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, వివిధ బ్యాంకుల ప్రతినిధులు ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ సీఈవో

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని జెడ్పి సీఈవో బి.గౌతంరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం లోపల ఉన్న ఉపయోగపడని వస్తువులను కార్యాలయ లో పారిశుధ్య నిర్వహణ మరియు పరిశుభ్రతను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే కార్యాలయ బయట మరియు చుట్టుపక్కల ప్రదేశాల్లో పిచ్చి మొక్కల తొలగింపు ఉపయోగపడని వస్తువుల తరలించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో బి.గౌతం రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అందరూ ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైన మార్పు కనబడే విధంగా ఉద్యోగులందరూ కృషిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.గౌతంరెడ్డి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ఈఈ పి ఆర్ లక్ష్మణరావు సూపరింటెండెంట్లు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం శుక్రవారం కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో గౌరవ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామాల్లో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొడిమ్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలో కూడా ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా మసీదు నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపిడిఓ, ఎంపిఒ, సర్పంచ్, ఉప సర్పంచ్, పలువురు మహిళలు పాల్గొన్నారు. తదనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందరూ కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ ప్రణాళిక ఉద్దేశ్యాలను గ్రామ ప్రజలకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. అధికారులు మాట్లాడుతూ, 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పచ్చదనం పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## సర్పంచ్ కట్ట రాజేందర్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మోరపల్లి గ్రామంలో శుక్రవారం స్వచ్ఛత ర్యాలీని గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి స్థానిక ప్రభుత్వ పాఠశాల వరకు నిర్వహించారు ఈ ర్యాలీలో విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోరపల్లి సర్పంచ్ కట్ట రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవడమే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే వ్యాధుల రహిత సమాజాన్ని నిర్మించగలమని ఆయన విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,ఉపాధ్యాయ బృందం,ఏఎన్ఎం,ఆశ వర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు,వీఓఏలు,విలేజ్ శానిటేషన్ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ సిబ్బంది,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఎనిమిదవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 4193 విద్యార్థులకు గాను 4138 విద్యార్థులు హాజరు కాగా 55 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 847 విద్యార్థులకు గాను 809 విద్యార్థులు హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.9 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. అడిషనల్ కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత గారు జగిత్యాల లోని విజ్ఞాన ప్రైవేటు జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం కలదు కావున అవసరమైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఎవరైనా విద్యార్థులు ఈ రోజు పరీక్ష సరిగ్గా రాయకపోయినప్పటికి ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా రేపటి పరీక్షకు సిద్ధం కావాలని, ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు.జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

# జగిత్యాల వార్త

# సంప్రదాయాలకు విరుద్ధంగా శంకుస్థాపన

## షూ వేసుకుని టెంకాయ కొట్టిన ఎమ్మెల్యే

**రాయికల్ ప్రభాతవార్త:** రాయికల్ మండల పరిధిలో నిర్వహించిన మహిళా సంఘ భవన శంకుస్థాపన కార్య క్రమం అనూహ్యంగా వివా దానికి దారి తీసింది. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూజా కార్యక్రమంలో పాదరక్షలు తొలగించకుండానే టెంకాయ కొట్టడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది.సాధారణంగా శంకుస్థాపన, పూజా కార్యక్రమాల సమయంలో సంప్రదాయాలను పాటిస్తూ పాదరక్షలు తొలగించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షూ వేసుకుని టెంకాయ కొట్టడంతో అక్కడ ఉన్న ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ ఘటనను అక్కడే ఉన్న కొందరు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించడంతో విషయం వేగంగా స్థానికంగా ప్రచారం పొందింది. దీంతో ఎమ్మెల్యే వ్యవహారంపై పలువురు స్థానికులు స్పందిస్తూ పూజా సంప్రదాయాలకు గౌరవం ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కార్యక్రమం తొందరపాటులో నిర్వహించాల్సి రావడంతో ఇలా జరిగి ఉండవచ్చని కొందరు పేర్కొంటున్నారు. ఏదేమైనా ఈ ఘటన ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# లక్ష్మీపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

## ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన మాదాసు లింగయ్య సత్తవ్వ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,వారికి కానుకగా చీరను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గ్రామంలో 33 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని వెల్లడించారు.పేద, మధ్యతరగతి ప్రజల చిరకాల కోరికైన సొంతింటి కలను తెలంగాణ ప్రభుత్వం నెరవేరుస్తోంది.విడతల వారీగా 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని.ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న ప్రగతి ప్రణాళిక ఒక గొప్ప కార్యక్రమమని,ఇది ప్రజాప్రతినిధులకు ప్రజలకు సేవ చేసేందుకు ఒక గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు.గ్రామాల్లో పారిశుధ్యం,ప్లాస్టిక్ నివారణ,తాగునీటి వృధాను అరికట్టడంపై ప్రజలు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రభుత్వ కార్యాచరణ విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యవసరమని,రాబోయే 99 రోజుల కార్యాచరణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి,ఎంపీడీవో రమాదేవి,మాజీ ఏఎంసి చైర్మెన్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెరుకు జాన్,రాజీరెడ్డి,గంగన్న,రాజేష్ బోనగిరి నారాయణ,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

ఆర్చరీ క్రీడ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడా అని,విద్యార్థులకు జ్ఞాపకశక్తితో పాటు ఏకాగ్రత అభివృద్ధి చెందుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం లభించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు సైతం ఎంపిక చేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా!! హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అసమాన ప్రతిభను కొనసాగించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు...



# వినికిడి సామర్థ్యాన్ని కాపాడుకోవాలి

**కరీంనగర్ హెల్త్,ప్రభాత వార్త:**

సెల్ ఫోన్ లు,ఇయర్ ఫోన్‌ల వినియోగాన్ని తగ్గించడం ద్వారా వినికిడి సామర్థ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఈఎన్టీ హెచ్ఓడి డా.రమణా చారి సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ ఒటోలరైనగొలోజిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా శాఖలు సంయుక్తంగా శుక్రవారం సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత చెవి, ముక్కు, గొంతు ఆరోగ్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా.ఎ.శైలజ మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతులోకి స్వతహాగా ఎలాంటి వస్తువులను పెట్టవద్దని హెచ్చరించారు. ఐఎంఏ జిల్లా కార్యదర్శి డా.ఎన్.మహేష్ బాబు మాట్లాడుతూ తరచుగా ముక్కు తీయడం వల్ల ఇన్ఫెక్షన్ లు, ఇతర సమస్యలు వస్తాయన్నారు. ఏఓఐ జిల్లా అధ్యక్షుడు డా.సాయి ప్రసాద్ రావు మాట్లాడుతూ కూల్ డ్రింక్స్ సేవించడం నివారించాలని, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. 300 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రవీంద్ర, ఐఎంఏ జిల్లా కోశాధికారి డా.నీలిమ, డా.విజయ్ కుమార్, డా.రామచంద్ర, డా.వంశీ కృష్ణ, డా.మనోజ్, డా.జాదవ్ రాజ్ కుమార్, డా.ప్రశాంత్, డా.వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.




# ఆడబిడ్డ పెళ్లికి 'పొన్నం' కాను- గ్రామంలో ఆడపిల్ల పెళ్లికి రూ.5,016 కట్నం అందజేత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

తిమ్మాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ హామీలు నెరవేర్చడంలో మండలంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట.. గెలిచిన తర్వాత విస్మరించకుండా నెరవేరుస్తున్నారు. గెలిచిన వారం రోజుల్లోనే తాగునీటి సమస్య పరిష్కరించారు. మంచినీటి బావి నుంచి పైపులైన్ నిర్మించి నీటి సరఫరా ప్రారంభించారు. ఇక గ్రామంలో కోతుల సమస్య తీర్చేందుకు చర్యలు చేపట్టారు, కుల సంఘాలు, గ్రామస్తుల సహకారంతో కోతులను ఊరి నుంచి తరిమే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక తాజాగా మరో కీలక హామీ అయిన పొన్నం కానుకను శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన కోలిపాక లక్ష్మి ్ర -భూమయ్య గార్ల కూతురు కోలిపాక అనూష వివాహం శుక్రవారం జరిగింది. పెళ్లికి హాజరైన సునీత అనిల్‌గౌడ్ పొన్నం కానుకగా రూ.5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ త్వరలోనే గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ హామీ కూడా నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తానని, హామీ ఇవ్వని పనులు కూడా చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ నాయకులు కొలిపాక రాములు,బినపెల్లి బాలయ్య, కొలిపాక రాజయ్య, కొలిపాక మల్లయ్య, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక రాములు, కొలిపాక అనిల్, పాల్గొన్నారు



# బీజేపీ విధానాలతో దళితుల మనుగడకు ముప్పు.

**ఉద్యమించేందుకు దళితులు ఏకం కావాలి**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ ఉద్యమించేందుకు దళితులంతా ఏకం కావాలని ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ పిలుపునిచ్చారు.శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన టీపీసీసీ ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దళితులను అణగదొక్కేందుకు బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు. దళితులపై రాజకీయంగానే కాకుండా ఆధ్యాత్మిక పరంగానూ పెత్తనం చెలాయించాలని చూస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టకుంటే దళితుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలకులు పథకం ప్రకారమే దళితులనువిద్యకు దూరం చేస్తున్నారని, ఈ విధానాల ఫలితంగానే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్య దళితులకు, బడుగు బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా తయారయిందని ఆయన విమర్శించారు. గత పన్నెండు సంవత్సరాలలో కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండటం వల్ల కేంద్ర ప్రభుత్వ విధానమేమిటో తేటతెల్లమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే దళితులకు, బడుగు బలహీనవర్గాల పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారని, తద్వారా పిల్లలు విద్యకు దూరమై కూలీ పనులు చేసుకునే పరిస్థితి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 12న బాధ్యతల స్వీకరణ..టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన గాంధీ భవన్ లోటీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్ర ్మం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం అనంతరం దళితులను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడ తామన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మె ల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని దళిత సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ విభాగం సమన్వయకర్త శుక్లా, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్, టీపీసీసీ దళిత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఉస్మానియా జాక్ నాయకులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# రేణికుంట లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రభుత్వం చేపడుతున్నప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేణికుంట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామాన్ని పరిశుభ్రంగా,



పచ్చగా ఉంచేందుకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని సందర్శించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రతను పాటించి, పచ్చదనాన్ని పెంపొందించాలని, గ్రామంలో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి ఎంపీఓ శ్రీనివాస్ గారు,వార్డు సభ్యులు కొర్రి వంశీ, బోయిని శంకరయ్య, బావండ్ల ప్రవీణ్,కనపర్తి చంద్రశేఖర్, ఏ.ఇ సాయిశ్రీజ, ఆశకార్యకర్తలు, అంగవాడి టీచర్స్, స్కూల్ టీచర్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్ లో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై పవర్ ప్రజెంటేషన్**

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లాలో మిషన్ మోడ్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 99 రోజులపాటు చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను వివరించారు. మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందన్నారు. ఐదు స్థాయిలో ఈ కార్యక్రమం కన్నుల పండుగల సాగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2 న నియోజకవర్గస్థాయిలో జిల్లాస్థాయిలో మే 22న రాష్ట్రస్థాయిలో జూన్ 2న కార్యక్రమం సాగుతుందన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ తో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత,ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం ఆరోగ్యము సురక్షి తంగా చేరండి, సంక్షేమము పిల్లల భద్రత , రక్షణ,క్రీడలు,మహిళలు పర్యవరణం సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ముందుండి విజయవంతంగా చేపడుతుందని తెలిపారు.



# ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో..
# వార్డుల వారిగా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక ఏర్పాటు చేస్తాం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీల చైర్మన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంబించారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్(దిలీప్)ల అధ్యక్షతన కమీషనర్‌లు సయ్యద్ ముసబ్ అహ్మద్, మహ్మద్ అయాజ్‌లు మున్సిపల్ కార్యలయాలలో మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్బంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డుల చొప్పున 10రోజుల వ్యవధిలో 30వార్డులలో ఉన్న శానిటేషన్, ఎలక్ట్రిషన్ వంటి పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించి వాటిని త్వరిగతిన పూర్తి చేస్తామన్నారు. వార్డులలో ఉన్న సమస్యలు రోడ్లు, మురికి కాల్వలకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసి వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్చి 6వ తేది నుండి ఈ నెల 15వ తేది వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వార్డులలో ఉన్న మౌళిక సదుపాయాలు తాగునీరు, పారిశుద్యం, ఎలక్ట్రిషన్ వంటి సమస్యలు తక్షణమే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గూడురి అంజలి, మహ్మద్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్‌లు భూపాల్‌రెడ్డి, ఆర్ రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు రాజ్‌కుమార్, దీపిక, సీనియర్ అసిస్టెంట్‌లు వాణి, భాస్కర్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా నడుద్దాం.. చైర్‌పర్సన్ సుహాసిని**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని హుజురాబాద్ మున్సిపాలిటీలో పాలకవర్గ సభ్యులం, అధికార యంత్రాంగం అందరం కలిసి పట్టణ ప్రజల సహాకారంతో అభివృద్ధి పనుల వైపు కలిసి నడుద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పిలుపునిచ్చారు. హుజురాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం అందరం శాస్త్రీయకోణంలో వార్డుల వారిగా ప్రణాళికలు రూపొందించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ముందుకు సాగుదామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్‌పర్సన్ అంజలి, కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ కౌన్సిలర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రావుల భూపాల్‌రెడ్డి, సానిటరి ఇన్స్‌పెక్టర్ బి కిరణ్, ఏఈ సుధాకర్, టిపివో అశ్విని గాంధీ, రాజు, సుధీర్‌లతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# తనుగుల చెక్‌డ్యాం తక్షణమే నిర్మించాలి..

**సిర్సపల్లి డంప్‌యార్డు ప్రతిపాదన రద్దు చేయాలి..**

**జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో చిరకాలంగా ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అందులో భాగంగానే శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలి.. జమ్మికుంట మండలం తనుగుల చెక్‌డ్యాంను తక్షణమే నిర్మించాలి.. హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో ఏర్పాటు తలపెట్టిన డంపింగ్ యార్డు ప్రతిపాదనను రద్దు చేయాలని శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన ప్రజాపాలన సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి తుమ్మల నాగేశ్వర్‌రావుకు హుజురాబాద్ బిఆర్‌ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలపై సమావేశంలో వినిపించి, లిఖితపూర్వకంగా మంత్రి తుమ్మలకు వినతి పత్రం సమర్పించారు. హుజురాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న స్పోర్ట్స్ గ్రౌండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. యువతకు క్రీడ సదుపాయాలు కల్పించేందుకు ఈ గ్రౌండ్ యువతకు అవసరమని ఆయన అన్నారు. జమ్మికుంట మండలం తనుగుల మానేరువాగుపై ఉన్న చెక్‌డ్యాంను ఇసుక మాఫీయా పేల్చివేయడంతో నీరు వృదాగా పోతుందని, తక్షణమే ఈ వేసవిలో చెక్‌డ్యాం తిరిగి నిర్మించాలని, ఇసుక మాఫీయాల ఆగడాలను అరికట్టాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసారు. శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేసి, వీణవంక మండలంలోని రైతాంగానికి తాగునీరు, సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని అక్కడి పరిసరాలను పంట పొలాలను రక్షించవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసారు. వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట నుండి కరీంనగర్ వెళ్లే డబుల్ రోడ్ మండల కేంద్రంలోనే పని ఆగిపోయిందని, వెంటనే ఆ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కోరారు. ఇదిఇలా ఉండగా.. హుజురాబాద్ నియోజకవర్గంలోని 107 గ్రామపంచాయితీలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే కోటాలో ప్రభుత్వపాలన నిబంధన కట్టుబడి తక్షణమే మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట-బూజునూరు, నాగంపేట-రాచపల్లి రోడ్లు, వంతెన నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రావాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.





హుజూరాబాద్ వార్త

# హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ ను విజయవంతం చేయాలి

హుజురాబాద్, ప్రభాత వార్త:

గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు వేసే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ (హెచ్.పి.వి) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ సాజిదా అన్సారి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం కోసం హుజురాబాద్ డిప్యూటి డిఎం, హెచ్ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి లతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ పరిధిలో హుజు రాబాద్ ఏరియా ఆసుపత్రిలో, జమ్మికుంటలో వాక్సినేషన్ కార్యక్రమం ఈనెల 8వ తేది నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ వ్యాక్సినేషన్ 14 సంవత్స రాలు నిండిన బాలికలకు మాత్రమే వేయడం జరుగుతుందని అన్నా రు. జిల్లాలో 9,936 మంది 14 సంవత్సరాలు నిండిన వారు ఉన్నారని, వారిలో 2,313 మందికి వేయడం జరుగుతుం దన్నారు. వ్యాక్సినేషన్ వల్ల ఎలాంటి ప్రమాదాలు ఉండవని, అపోహాలు పెట్టుకోరాదని ఆమె అన్నారు. డాక్టర్ చందు మాట్లాడుతూ... వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ పరిధిలోని వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేస్తారన్నారు. ఇప్పటికే 14 సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించడం జరిగిందని, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వారిని తీసుకొని వచ్చి టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వ్యాక్సినేషన్ కోసం వచ్చే బాలికలకు ఏరియా ఆసుపత్రిలో మొదటి అంతస్తులో రెండు గదులు కేటాయించడం జరిగిందని, వ్యాక్సినేషన్ విజయవంతం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరంలోని 66 డివిజన్లను అభివృద్ధి చేసే దిశగా పాలకవర్గం కృషి చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగరంలోని 1, 2 డివిజన్ పరిధిలోని చంద్రపూర్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం మేయర్ కొలగాని శ్రీనివాస్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ప్రారంభించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో 1, 2 డివిజన్లలో పరిసరాలను శుభ్రం చేయడం, ఖాళీ స్థలాల్లోని చెత్తను తొలగించడం, డ్రైనేజీలలో పేరుకుపోయిన సిల్టును తొలగించే పనులు చేపట్టారు. రూ.10 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి కరీంనగర్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు తీసుకువచ్చి విలీన గ్రామాల డివిజన్లతో పాటు అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించి నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి డివిజన్‌కు అదనంగా కార్మికులను నియమించి ఖాళీ స్థలాలు, డ్రైనేజీలు శుభ్రపరచడం, అవసరమైన చోట కొత్త డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. న్గరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఎంఏ షాహిద్ మసూద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు అపర్ణ జితేందర్, సాదవేణి లావణ్య, అధికారులు, సిబ్బంది, కార్మికులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడితో గొడవ పడి..
# యంజెపి గురుకులం నుండి..
# కనిపించకుండాపోయిన విద్యార్థి..

**స్కూల్ ముందు తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ శివారులోని ప్రైవేట్ భవన సదుపాయంలో చాలాకాలంగా నిర్వహించబడుతున్న ప్రభుత్వ మహాత్మా జ్యోతిరావుపూలే (యంజెపి) బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఇమ్మడి శశాంక్ 16, పదోవ తరగతి విద్యార్థి గురువారం రాత్రి 11గంటల సమయంలో ఇదే పాఠశాల లెక్కల ఉపాధ్యాయునితో ఘర్షణపడి ఆ రాత్రికి రాత్రే ఇంటికి వెళ్తున్నానని తోటి విద్యార్థులకు చెప్పి బయటకు వెళ్లిపోయినట్లు పాఠశాల విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థి శశాంక్ శుక్రవారం సాయంత్రం వరకు తన స్వగ్రామం కందుగుల గ్రామంలోని తన ఇంటికి వెళ్లకపోవడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురై వారికి తెలిసిన గ్రామస్తులను వెంటపెట్టుకుని హుజురాబాద్‌లోని యంజెపి గురుకుల పాఠశాలకు వెళ్లి పాఠశాల ప్రిన్సిపల్‌ను, ఉపాధ్యాయులను జరిగిన సంఘటనపై ఆరా తీసినప్పటికి వారి నుండి పొంతనలేని సమాధానాలు రావడంతో విద్యార్థి తండ్రి ఇమ్మడి బాబయ్య, విద్యార్థి బంధువులు, గ్రామస్తులు అదే పాఠశాల విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. 24గంటలు కావస్తున్న విద్యార్థి శశాంక్ ఆచూకీ తెలియరాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో తన బిడ్డ శశాంక్‌ను తాను అప్పగించానని, పాఠశాల ప్రిన్సిపల్ తిరిగి నా బిడ్డను నాకు అప్పగించాలని అందరు ఉపాధ్యాయులు, సిబ్బంది పాఠశాలలో ఉండగానే తన కుమారుడు శశాంక్ ఎలా బయటకు వెళ్లిపోతాడని తండ్రి బాబయ్య ప్రిన్సిపల్‌ను నిలదీసారు. అయినప్పటికి ఉపాద్యాయులు సరైన రీతిలో సమాధానం చెప్పకపోవడంతో రాత్రి 8గంటల వరకు గురుకులం ముందు ఆందోళన కొనసాగుతూనే ఉంది. ఈ యంజెపి పాఠశాల వీణవంక మండల కేంద్రానికి సంబందించిన పాఠశాల కావడం, అక్కడ వసతీ సదుపాయాలు లేకపోవడంతో అధికారుల అండదండలతో 30కిలోమీటర్ల దూరంలో ప్రైవేట్ భవన సముదాయంలో పాఠశాల కొనసాగుతుంది. పాఠశాల ప్రిన్సిపల్ సంపత్‌కుమార్ విద్యార్థి అచూకీ కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి జరిగిన సంఘటనను తీసుకెళ్లామని మీడియాకు వెల్లడించారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన కౌన్సిలర్లు, అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారం రోజుల పాటు వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సానిటేషన్, తడిపొడి చెత్త వేరు చేయడం, వీధి దీపాలు, తాగునీరు వంటి పెండింగ్ పనులను దగ్గరుండి పూర్తి చేయిస్తే వార్డుల్లో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పట్టణాన్ని



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పరిశుభ్రంగా ఉంచుకోవడానికి వార్డుల వారీగా ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్వహిస్తామని చైర్మన్ పేర్కొన్నారు. కమిషనర్ ఆకుల వెంకటేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోజువారీ పనులపై అవగాహన కల్పించారు. సమావేశం అనంతరం కలెక్టర్ 5వ వార్డు టీచర్స్ కాలనీలో జరుగుతున్న సానిటేషన్ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ లింగయ్య, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి ప్రత్యేక కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నపెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలందరికీ హెల్త్ ప్రొఫైల్ రూపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో 99 రోజుల కార్యక్రమంపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఇందిర మహిళా శక్తి పథకం కింద ఉన్న లక్షా 20 వేల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

మార్చి 15 వరకు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. కల్తీ ఆహారం, నూనె వాడకం తగ్గించడం ద్వారా గుండె సంబంధిత, క్యాన్సర్ వ్యాధులను నివారించవచ్చని ఆయన చెప్పారు. వ్యాధులు ముదిరే వరకు వేచి చూడకుండా, ప్రాథమిక దశలోనే పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచించారు. ఆరోగ్య శిబిరాల్లో నిర్వహిస్తున్న బీపీ, షుగర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ప్రతిజ్ఞ, పట్టణంలో అవగాహన ర్యాలీ.

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తారని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కాలువల శుభ్రపరచడం, చెరువుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రంగా ఉంచడం, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయడం వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమృత్ పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేయండి

### పార్లమెంట్లో గళమెత్తాలని ఎంపీ వంశీకృష్ణకు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన 40 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 130 కులాలను బీసీలుగా గుర్తించగా, అందులో 90 కులాలు మాత్రమే కేంద్ర ఓబీసీ జాబితాలో ఉన్నాయని ఆయన వివరించారు. మిగిలిన 40 కులాలు ఓబీసీ కేటగిరీలో లేకపోవడం వల్ల రాబోయే జనగణనలో బీసీల సంఖ్య వాస్తవంగా ఉన్న దానికంటే తక్కువగా నమోదు అయ్యే ప్రమాదం ఉందని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు.



ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు, పథకాలు ఆ కులాలకు అందకుండా పోవడంతో పాటు, రిజర్వేషన్లకు సైతం ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీని కోరారు. అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సతీష్ వినతిపై ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించి, పార్లమెంట్‌లో బీసీల సమస్యలపై గళమెత్తి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పాత మెడికల్ ఎక్విప్మెంట్ విక్రయం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న పాత మెడికల్ పరికరాలను విక్రయించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ తెలిపారు. ఆసక్తి గలవారు సంబంధిత పాత ఎక్విప్మెంట్ కొనుగోలుకు సీల్డ్ కొటేషన్లను పూర్తి వివరాలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించవచ్చు. వరాల కోసం 849906 1999,9492457809 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో వివరించారు.

# పెద్దపల్లి వార్త



## పెద్దపల్లిలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

### 98 శాతం హాజరు నమోదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా అధికారి కల్పన తెలిపారు. మ్యాథమెటిక్స్ 2బి, జంతు శాస్త్రం, చరిత్ర సబ్జెక్టులకు జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 3,885 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 3,828 మంది హాజరయ్యారు. 57 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో జిల్లాలో 98 శాతం హాజరు నమోదైంది. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగాయని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ గుజ్జుల కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను నాలుగవ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు మొక్కను బహూకరించి, హరిత స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి, మున్సిపాలిటీ పరిధిలోని పనులపై వారు కలెక్టర్‌తో చర్చించారు. అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.

## పిచ్చి చెట్ల తొలగింపు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్ లో రహదారుల పక్కన పెరిగిన పిచ్చి చెట్లను తొలగించే పనులు చేపట్టారు. ప్రజాప్రతినిధి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు విభాగ ప్రజాప్రతినిధి కన్నూరి భాగ్యలక్ష్మి శ్రీ శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎల్కలపల్లి గేట్, చైతన్యపురి కాలనీ, గౌతమినగర్ ప్రాంతాల్లో రహదారుల రెండు వైపులా పెరిగిన పిచ్చి చెట్లను యంత్రంతో తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో రహదారులపై ప్రయాణించే వారికి ఇబ్బందులు తొలగినట్లు స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో విభాగ అధికారి సాయికుమార్, సమాఖ్య అధ్యక్షుడు సంతోష్, సంపత్, మజ్జు, ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సదాకర్ కొయ్యడ, సాయికుమార్ సన్నీ, అనిల్, కంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్‌కు ఎంపికైన గుడెల్లి సృజన

### సివిల్స్ ఫలితాల్లో 55వ ర్యాంకు



ఐఏఎస్‌కు ఎంపికైన గుడెల్లి సృజన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు, సెంటనరి కాలనీకి చెందిన గుడెల్లి సృజన సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఘనవిజయం సాధించారు. 2025 ఆగస్టులో జరిగిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (సీఎసఈ) పరీక్షల్లో ప్రతిభ చాటిన ఆమె, 2026 ఫిబ్రవరి 27న నిర్వహించిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)లోనూ సత్తా చాటారు. తుది ఎంపిక జాబితాలో ఆమె 55వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. సింగరేణి ఉద్యోగి గుడెల్లి రాజేశంరాణి దంపతుల కుమార్తె అయిన సృజన, గతంలో గ్రూప్1 పరీక్షలో 35వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆమె, అంకితభావంతో కష్టపడి సివిల్స్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల స్థానికులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చొప్పదండి వార్త



## ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో పాల్గొని మాట్లాడారు మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై సమీక్ష చేశారు మార్చి 15 వరకు సంబంధించిన షెడ్యూల్ను చర్చించారు ఈ సందర్భంగా పలు ప్రాంతాలను శుభ్రపరిచారు ఈ సందర్భంగా వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ కనమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యాం కుమార్ ఓలుగొత్తుల సురేష్ కొత్త సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి జిట్టా మంగ కుమార్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ మెప్మా టి ఎం సి ఎం అనిత ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అంజయ్య ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**

**చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇండ్లను మంజూరు చేసాం**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెద్ది సత్తవ్వ మల్లేశం దంపతుల గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సత్తావ్వ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## గుమ్లాపూర్ లో ఉచిత గర్భకోశ నివారణ శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ నివారణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పశువులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ లింగారెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి తోపాటు వైద్యులు పశువైద్య సిబ్బంది గోపాలమిత్ర లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గుమ్మాలాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్ ప్రారంభించారు



## మహిళల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:




మహిళల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా నిర్వహించిన మహిళలకు సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని అన్నారు మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని అందుకు అనుగుణంగా ప్రత్యేకమైన బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు ఇప్పటికే మహిళలకు రుణాలను అందించి కోటీశ్వరులను చేశామని తెలిపారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు అనంతరం పలు రంగాలలో విశిష్ట సేవలను అందించిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఉప్ప శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కౌన్సిలర్లు కనమల రాజశేఖర్ ఓలుగొత్తుల సురేష్ పిట్టల వెంకటేష్ గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా శాఖ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కోరుట్లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక డ్రైవ్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ రవీందర్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ లో మున్సిపల్ అధికారులతో పాటు ఆయా అవార్డుల కౌన్సిలర్లు బస్టాండ్ ఆవరణ శుభ్రపరచి పిచ్చి మొక్కను తొలగించి, చెత్తాచెదారాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్లలో మార్చి 6 నుండి మార్చి 15 వరకు 10 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మున్సిపల్ అధికారులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షానగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

రామడుగు, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామడుగు మండలం లోని షానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గునుకొండ శైలజఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టోర్ రూమ్ క్లీన్ చేయడం జరిగింది .గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మట్టి కుప్పలను జెసిబి తో తొలగించారు. ఈ సందర్బంగా సర్పంచ్ శైలజ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ భాగ్యసభలు కావాలని గ్రామం పచ్చదనంతో క్లీన్ గా ఉండడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరుత అంజయ్య,పంచాయతీ కార్యదర్శ మధుసూదన్, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, వార్డు సభ్యులు పర్లపల్లి సురేష్, పర్లపల్లి శంకర్, తిరుపతి సెండ్ల , కొత్త అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ కర్ణ, చిరుత వేణు, చిరుత శ్రీను, కరోబర్ రమేష్, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కొరుటపల్లి లో మహిళా దినోత్సవ వేడుకలు

రామడుగు, ప్రభాతవార్త :




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలం లోని కొరుటపల్లి గ్రామంలో బి సి ఐ ,నవక్రాంతి ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళల సాధికారత, లింగ సమానత్వం, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కొరుటపల్లి సర్పంచ్ మ్యాకల మహేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ, డబ్ల్యూ ఎఫ్ మేనేజర్ నికిత, ఎపిమ్ మాధవి, ఫీల్డ్ ఫెసిలిటేటర్ వనిత మరియు ఇతర ఫీల్డ్ ఫెసిలిటేటర్లు పాల్గొన్నారు.

## బిజెపి కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ సన్మానించారు ఈ మేరకు మూడవ కౌన్సిలర్ జిల్లా అర్చన శ్రావణ్ కుమార్ 8వ కౌన్సిలర్ రాజ్యాంగ రాజు 13వ కౌన్సిలర్ జిట్ట మంగ కుమారులను ఘనంగా సన్మానించారు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎంపీటీసీ తోట కోటేష్ జిల్లా నాయకులు ఎడవల్లి రాజారం పలువురు నాయకులు పాల్గొన్నారు

# వైభవంగా నృసింహుడి ఉత్తర దిగ్యాత్ర

స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ ఉగ్ర, యోగ లక్ష్మీనరసింహస్వామి వార్ల ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళలో స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్లకిపై ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు,వేద పండితులు పూలమాలలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ



వాయిద్యాలతో దేవాలయం నుండి ఊరేగింపుగా ఉత్తరం వైపుగల వాగు సమీపాన ఉన్న ఉసిరిక చెట్టు వద్దకు తీసుకువెళ్లారు. తదుపరి ఉసిరిక చెట్టు కింద ఏర్పాటు చేసిన వేదికపై స్వామి వార్లను ఆశీనులను చేశారు. అర్చకులు వేద పండితులు మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వందలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. పూజల అనంతరం తిరిగి ఊరేగింపుగా స్వామివారు దేవాలయానికి వెళ్లారు. మార్గమధ్యన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్,పాలక మండలి సభ్యులు,దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో పీఎస్ఆర్ సుడిగాలి పర్యటన

పైడిపల్లిలో మల్లికార్జున స్వామీ ఆలయంలో పూజలు శుభకార్యాలకు హాజరు,

బాధితకుటుంబాలకు పర మార్శ,ఆర్థిక సహాయం

ప్రభాత వార్త,వెల్గటూర్:

వెల్గటూర్ మండలంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొను గోటి శ్రీనివాసరావు (పీ ఎస్ ఆర్) సుడి గాలి పర్యటన చేశారు. పైడిపల్లి గ్రామంలో మల్లన్న బోనాల జాతరలో పాల్గొని స్వామీ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా యాదవ సామాజిక వర్గం వారు పీ ఎస్ ఆర్ ను ఊరి పొలి మేర ల నుంచి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. ఆలయ అభివృద్ధికి సహక రిస్తామని యాదవులకు పీఎస్ఆర్ హామీ ఇచ్చారు. అనంతరం కొత్తపేట గ్రామానికి చెందిన కిషన్ రావు కూతురు వివాహ వేడుకలకు చల్లూరి రాం చంద్రం కుమారు డు అలాగే యాగండ్ల మల్లేశం కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెల్గటూర్ సర్పంచ్ బండమీది కవిత గోపి పీఎస్ఆర్ కు తన అనుచరులతో కలిసి సన్మానం చేశారు.వెల్గటూర్ లో



ఇటీవల మృతి చెందిన వకులాభరణం నరసింహ స్వామి కుటుంబాన్ని అలాగే కిషన్ రావు పేట్, సంకెనపల్లి కొత్తపల్లి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి (పీ ఎస్ ఆర్)ఆర్థిక సహాయం అంద చేశారు.ఈ కార్యక్రమంలో భషీర్ చుక్క శంకర్ రావు, ఎలుక రాజు, కుమార్, మహేందర్ రెడ్డి బండమీది గోపి, సంఘ రమేష్ గాజుల రవికుమార్ సుగ్రీవరావు నూనె శ్రీనివాస్, మాచర్ల రాజేందర్ రా మ్దేని కోటయ్య , జాడి రాజేశం,సతీష్, మెరుగు నరేష్, మురళీ, శ్రీకాంత్ రావు నరేష్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, అమరీష్ సుధాకర్ రావు రాకేష్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో గల గణపతి ఆలయంలో అర్చకులు వేద పండితులు శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో గణపతి ఉపని షత్తులతో అభిషేకం, హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను దర్శించుకుని,పూజల్లో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఈఓ కట్ట శ్రీనివాస్‌ను పరామర్శించిన రైతులు



**బుగ్గారం ప్రభాతవార్త:** బుగ్గారం మండలం సిరికొండ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఈవో షెకల్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కట్ట శ్రీనివాస్ ను పరామర్శించిన మద్దునూరు గ్రామ రైతులు ఎనుగు ఆదిరెడ్డి, నక్కా.రాజు,సోమ.మల్లేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి.మహేష్లు ఉన్నారు.

## కొత్తపేటలో ప్రజా పాలన ప్రగతి పరిసరాల పరిశుభ్రత

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈరోజు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో కొత్తపేట గ్రామంలో సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో ఎండపల్లి ఎంపీడీవో డి .కృపాకర్ సందర్శించి పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేయించినారు. అలాగే రైతు వేదిక మరియు డీపీఇ పి స్కూల్ , ఎంపీపీస్, స్కూల్, జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు అంగన్వాడి కేంద్రాలు ఎంపీడీవో సందర్శించినారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసినారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్ మరియు పంచాయితీ కార్యదర్శి , అంగన్వాడీ టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, సి ఏ, స్కూల్ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ఓదెల,ప్రభాతవార్త:**ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సదాశివు తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్,దళిత హక్కుల రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్, కనగర్తి మాజీ సర్పంచ్ ఆది మధుసూదన్ రావుఈ కార్యక్రమంలో కందుల అశోక్ పటేల్ , వంగ రవీందర్ , రాజు , ఎర్రయ్య , రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రోడ్ల దుస్థితిపై గళమెత్తిన వార్డు సభ్యురాలు

నిధులు కేటాయించాలని రామమ్మ డిమాండ్

సిసి రోడ్లు,కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి

14, 15వ ఆర్థిక సంఘం నిధులతో వార్డును అభివృద్ధి చేయాలి

7వ వార్డు సభ్యురాలు మానుమండ్ల రామమ్మ

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని 7వ వార్డులో నెలకొన్న పలు రోడ్డు,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డు సభ్యురాలు మానుమండ్ల రామమ్మ గ్రామ సర్పంచ్ పాఠకుల అనూష,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్యలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వార్డులోని మానుమండ్ల రామయ్య ఇంటి నుండి ఎదుళ్ల కనకయ్య ఇంటి వరకు,బెజ్జంకి సతీష్ ఇంటి నుండి సంతు ఇంటి వరకు మట్టి రోడ్లు వేయాలని,అలాగే చిన్న నేరుపట్ల లక్ష్మి ఇంటి నుండి ఎదుళ్ల మల్లేశం ఇంటి వరకు,నేరువట్ల నరసయ్య ఇంటి నుండి మెయిన్ రోడ్డు వరకు, గడ్డం రాంరెడ్డి ఇంటి నుండి కూసుకుంట్ల వెంకటరెడ్డి ఇంటి వరకు సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు.వీటితో పాటు మోధుంపల్లి బుచ్చయ్య ఇంటి ముందు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని,ఎస్సీ కాలనీలోని పాత బావికి మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు.14, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులను తక్షణమే చేపట్టి వార్డు ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానుమండ్ల శ్రీనివాస్,కుల పెద్దలు నేరువట్ల శంకరయ్య,మోదుంపల్లి కొండయ్య,యూత్ నాయకులు నేరువట్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

మండల స్పెషల్ ఆఫీసర్ జి సునీత

బుగ్గారం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని బుగ్గారం మండల స్పెషల్ ఆఫీసర్ జి సునీత అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలోని ప్రతి వార్డులలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్థాల వల్ల పరిసరాలలో దోమల బెడద ఎక్కువగా ఉండి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు.అదే విధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, ఎంపీడీవో సుమంత్,మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ , వార్డు సభ్యులు, బెజ్జారపు రాజు, దూడ సుజాత, కేలేటి శిరీష, పెద్దనవేని రూప, దాసర్థి సుశీల, ఆకుల శేఖర్, దూడ పోషరాజు, పొన్నం రాహుల్, చుక్క లతశ్రి , జక్కుల లింగరెడ్డి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... శివ కళ్యాణం

- వైభవంగా ఆది దంపతుల లగ్గం
- కళ్యాణానికి భారీగా తరలి వచ్చిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శివార్చన వేదిక వద్ద శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మంటపం వరకు మేళ తాళాలతో ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈఓ, వధువు తరుపు అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. వరుడి తరుపున వరకట్నంగా భాజాపా నాయకులు ప్రతాప రామకృష్ణ రూ.1000కోట్లు అడుగగా, ఈఓ రమాదేవి అందుకు అంగీకరించారు. ఆలయంలోని ప్రధాన అర్చకులు శరత్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా కళ్యాణ తంతు నిర్వహించారు. ఉదయం 10గంటల 50 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున ఆది దంపతుల కళ్యానం జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేవస్థానం తరుపున ఈవో రమాదేవి, మున్సిపల్ తరుపున చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరికి ఒకరు జీలకర్ర బెల్లం పెట్టుకొని శివున్ని పరిణయమాడారు. కళ్యాణం కాగానే శివపార్వతులు ఒకరినొకరు తలంబ్రాలను చల్లుకున్నారు. ఆది దంపతుల కళ్యాణంతో వేములవాడ పట్టణంలోని ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి శరభ గజ్జల కార్యక్రమంతోపాటు బలిహరణ చేశారు. అనంతరం 8గంటలకు పెద్ద సేవలో పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్లను అందంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షించారు. సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కళ్యాణంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని తరించారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ కౌన్సెలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వామివారిని దర్శించుకున్నారు.

## పరిశుభ్రమైన పట్టణాల దిశగా ప్రజా పాలన

**- ప్రగతి ప్రణాళిప్రారంభించిన శాసన సభ్యులు**

**డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ గారు, గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ద్వారా ప్రారంభించడం జరిగినది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమమును విజయవంతం చేద్దామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం లక్ష్యమని తెలిపారు. ఈ సంధర్భముగా ప్రణాళిక బద్ధమైన మున్సిపాలిటిగా జగిత్యాల లక్ష్యముగా కృషి చేద్దామని తెలిపారు. ప్రజల భాగసామ్యముతోనే ఇది సాధ్యమవుతుందని కావున ప్రజలందరు మున్సిపాలిటికీ సహకరించాలని చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ నిషేదించాలని, సకాలములో పన్నులు చెల్లించాలని తెలిపారు. ఈ సంధర్భముగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పట్టణ దిశముగా అడుగులు పడాలంటే మార్పు ప్రజలతోనే సాధ్యమని, ప్రజలు చెత్త బహిరంగ ప్రదేశములలో చెత్త వేయవద్దని ప్రజలు సంకల్పిస్తే వెంటనే మార్పు వస్తుందని కావున ప్రజలు సహకరించాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణము, ప్రజలకు అందుబాటులో పుర సేవలు మరియు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యముగా మా పాలక వర్గం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరు మున్సిపాలిటి సహకరించాలని ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమమును విజయవంతం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఇట్టి కార్యక్రమములో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆర్ డి ఓ మధుసూదన్, కమిషనర్ స్పందన, కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, బదుగు పద్మ రాజేందర్, బోల్లరపు స్వప్న గిరిధర్, దుమాల రాజ్ కుమార్, మొహమ్మద్ ఆయుబ్ ఖాన్, తోపారపు లావణ్య రజనీకాంత్, క్యాదాసు నవీన్, కూతురు శేఖర్, మానపురి పవిత్ర మహేష్, శ్రీనివాస్, ఖాజా కమలుద్దిన్ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అర్పిలు, మహిళా సంఘాల సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ అభివృద్ధి పనులకు రూ.6.83 కోట్లు నిధులు మంజూరు

**రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**



మంథని ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గంలోని మంథని డివిజన్లో ఏంజిఎన్ఆర్ఈజిఎస్ క్రింద రూ .6. 83కోట్ల నిధులు వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసినట్టు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ నిధులు డివిజన్లోని వివిధ గ్రామాలకు ఈ విధంగా మంజూర అయినాయి. మంథని మండలంలో నీ రూ.2.98 కోట్లు మంజూరు కాగా వాటిలో అడవిసోమన్ పల్లికి రూ.10 లక్షలు,ఆరెందకు రూ.10 లక్షలు, బెస్తపల్లికి రూ.5 లక్షలు, భట్టుపల్లికి రూ .10 లక్షలు, బిట్టుపల్లి కి రూ.5 లక్షలు, చిల్లపల్లికి రూ.5 లక్షలు, చిన్నఓదెల రూ.10 లక్షలు, దుబ్బపల్లికి రూ.10 లక్షలు, ఎక్లాస్ పూర్ కి రూ.10 లక్షలు, గద్దలపల్లికి రూ.10 లక్షలు, గోపాల్ పూర్ కి రూ.10 లక్షలు, గుమ్నూర్ (లక్ష్మీపూర్)కి రూ.10 లక్షలు, గుంజపడుగుకి రూ.15 లక్షలు, కాకర్లపల్లికి రూ .5 లక్షలు, కన్నాల వేంపాడు కి రూ.10 లక్షలు, ఖానాపూర్ కి రూ.10 లక్షలు, ఖాన్సాయిపేట కి రూ.15 లక్షలు, లక్కేపూర్ కి రూ.10 లక్షలు, మైదుపల్లి కి రూ.10 లక్షలు, మల్లేపల్లి కి రూ.10 లక్షలు, నాగారం కీ రూ.10 లక్షలు, నగరంపల్లి రూ.8 లక్షలు, నాగేపల్లి (స్వర్ణపల్లి) కి రూ.10 లక్షలు, పోతారంకి రూ.15 లక్షలు, పుట్టపాక కి రూ.10 లక్షలు, సిరిపురం కి రూ.10 లక్షలు, సూరయ్యపల్లి కి రూ.15 లక్షలు, తోటగోపయ్య పల్లి కి రూ .10 లక్షలు, ఉప్పట్ల కి రూ.10 లక్షలు, వెంకటాపూర్ కి రూ .10 లక్షలు మంజూరైనాయి. అదేవిధంగా ముత్తారం మండలంలోని 13 గ్రామాలకు రూ.1.10కోట్లు, రామగిరి మండలం లోని 15 గ్రామ పంచాయతీలకు రూ.1.40కోట్లు మంజూరైనట్లు అయిన తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీ లకు రూ.85 లక్షలు మంజూరయ్యాయని అదేవిధంగా పాలకుర్తి మండలం లోని నాలుగు గ్రామ పంచాయతీ లకు రూ.50 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు ఈ మేరకు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని వివరించారు. 1) బామ్లానాయక్ తండా – 20 లక్షలు2) జిడి నగర్ 10 లక్షలు3) కన్నాల 10 లక్షలు4) రాణాపూర్ 10 లక్షలు మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లాలోని 5 మండలాలకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ క్రింద 6 కోట్ల 83 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారికి 5 మండల్లాలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

## సంఘ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**7వ వార్డ్ కౌన్సిలర్ వరప్రదీప్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని మహిళా సంఘ సభ్యుల కోసం భవనం మంజూరు చేయాలని కోరుతూ 7వ వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే విజయర మణారావు నివాసంలో వినతి పత్రం అంద జేశారు. మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించేందుకు, వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక భవనం అవసరమని ఆయన ఎమ్మెల్యే కి వివరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి భవనం మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు బండ సురేఖ గెల్లు వసంత పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను గౌరవిస్తూ సన్మాన కార్యక్రమం, ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం జమాతే ఇస్లామి హింద్ ప్రతినిధులు నూతన కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ప్రజాప్రతినిధులు ఉపవాస దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ ప్రెసిడెంట్, సభ్యులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ సమీండ్ల లా వాణి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో ముదిరాజ్ సంఘం భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలు స్త్రీలు కుక్కల వినీత, చందా కావ్యలకు శ్రీమంతం గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో ముదిరాజ్ సంఘం భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు



గర్భిణీ స్త్రీలు స్త్రీలు కుక్కల వినీత, చందా కావ్యలకు శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అలాగే చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వము గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు అందజేస్తున్న పోషకాహారములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు నూతన కౌన్సిలర్ పంబాల సుజాత-రాము, వార్డు ఆఫీసర్ సంతోష్, ఆర్పి గంగజమున, పుష్పలత, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు. నిర్వహించి ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అలాగే చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. 33వ వార్డు నూతన కౌన్సిలర్ పంబాల సుజాత-రాము, వార్డు ఆఫీసర్ సంతోష్, ఆర్పి గంగజమున, పుష్పలత, అంగన్వాడీ సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధికి భాగస్వామ్యులమవుతాం..

### జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ ప్రశాంత్

హుజూరాబాద్/జమ్మికుంట :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణ అభివృద్ధికి



భాగస్వాయులమవుతామని ప్రతిజ్ఞ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6, 2026 నుండి మార్చి 15, 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మునిసిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని మరియు మనసా, వాచా, కర్మణా నా వంతుగా మునిసిపాలిటీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్ పి వి)వ్యాక్సినేషన్ పై అవగాహన సదస్సు...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;

జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిస్ట్రిక్ట్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా అతారి హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యాధికారులకు,వైద్య సిబ్బందికి హెచ్ పి వి వాక్సినేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.హెచ్ పి వి వైరస్ ఇన్ఫెక్షన్ దీర్ఘకాలం కొనసాగడం వల్ల వచ్చే గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణ మందే ఖిహెచ్‌పీవీ వ్యాక్సిన్ అని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్ అని తెలిపారు.భారత్‌లో మహిళల్లో వచ్చే రెండో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ఉందని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, ఈ వ్యాక్సిన్లు అవి లక్ష్యంగా చేసుకున్న హైరిస్క్ హెచ్‌పీవీ రకాలను నివారించడంలో దాదాపు 100!! సమర్థవంతంగా పనిచేస్తాయనీ తెలిపారు.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు యోని, వల్వార్, కొన్ని రకాల గొంతు క్యాన్సర్లు, జననేంద్రియ మొటిమలను నివారించడంలో కూడా ఈ వ్యాక్సిన్ తోడ్పడుతుంది.ఈనెల 8వ తేదీ ఆదివారం నుండి జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హెచ్ పి వి వ్యాక్సిన్ మూడు నెలల పాటు ప్రతిరోజు వేయడం జరుగుతుందని,14వ సంవత్సరం జన్మదినం జరుపుకున్న బాలికలు 15వ జన్మదినం చేసుకొనని బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులని తెలిపారు. అర్హులైన బాలికలు తమ వెంట ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి వ్యాక్సిన్ వేసుకోవాలని ఈ వ్యాక్సిన్ 100!! సురక్షితమైనదని అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ బి రమేష్, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 8న మెగా ఉచిత వైద్య శిబిరం.....

**మహిళలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.....**

**ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి...**

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో రెనోవ బన్ను క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి తెలిపారు. కరీంనగర్



జిల్లాజమ్మికుంట పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో ఈనెల 8న ఆదివ్నార అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజరాబాద్ జమ్మికుంట ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు గర్భాశయ ముఖ ద్వారం వద్ద సమస్యలు ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ కు సంబంధించిన లక్షణాలు ఉన్నా ఈ మెగా క్యాన్సర్ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉచిత హిమోగ్లోబిన్ టెస్ట్ తో పాటు ఈసీజీ లాంటి పరీక్షలు, మరికొన్ని రకాల ఇతర పరీక్షలను మహిళా దినోత్సవం సందర్భంగా ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల మహిళలందరూ సద్వినియోగం చేసుకొని క్యాంపులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కమలాపూర్ లో కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం స్థల పరిశీలన..

కమలాపూర్: ప్రభాత వార్త.

హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబు చొరవతో కమలాపూర్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన మార్కెటింగ్ అధికారులు వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ 23 గ్రామాలకు కూడలిగా ఉన్న కమలాపూర్ మండల కేంద్రంలో రైతులు రామాలయం వద్ద రోడ్లపై నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ వలన అటు రైతులు ఇటు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడమే కాకుండా యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న దానిని దృష్టిలో పెట్టుకొని ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో ఉన్న స్థలంలో కూరగాయల మార్కెట్ యార్డును నిర్మించడానికి జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్లేష్ స్థల పరిశీలన చేసినారు.రెవెన్యూ అధికారులు స్థలాన్ని నిర్ధారించిన తక్షణమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అధునాతన కూరగాయల మార్కెట్ యార్డును నిర్మిస్తామని తౌటం ఝాన్సీ రాణి తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ జనగాని శివకృష్ణ ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి ఆన్కార్ అశోక్ జి, మాజీ సర్పంచులు గంధసరి రవికుమార్, శనిగరంసమ్మయ్య, మోటం చిరంజీవి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తౌటం జాన్సీ రాణి మాట్లాడుతూ, రైతులు మరియు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ కూరగాయల మార్కెట్ యార్డు నిర్మాణం చేపడుతున్నామని, ఇది పూర్తయితే రైతులకు మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆర్థిక చేయూత: ప్రణవ్..

కమలాపూర్: ప్రభాత వార్త.

హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ శుక్రవారం కమలాపూర్ మండలంలోని లక్ష్మీ మ్మపూర్ గ్రామంలో మెరుగు ఎల్లస్వామి శ్వేత ల, ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే నియోజకవర్గంలో నూతన ఇంటి నిర్మాణాలకు ప్రోసిడింగ్ తో పాటు మొదటి విడత, రెండో విడత, చివరి విడత బిల్లులను కూడా అందజేశామని ప్రణవ్ తెలిపారు.ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలలోగా రెండో విడత ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారని దానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రణవ్ తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లతోపాటు గత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ కూడా త్వరలో చేయబోతున్నామని దానికి అనుగుణంగా ఇప్పటికే అధికారులను ఆదేశించామని నిరుపేదలైన అర్హులు ఆందోళన చెందవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆర్థిక చేయూత... ప్రణవ్.

## వీణ వంక ,ప్రభాత వార్త :

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద ప్రజల కళ్ళల్లో ఆనందం తో పాటు ఆర్థిక చేయూతను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ అన్నారు . వీణ వంక మండలం కనపర్తి గ్రామంలో అగ్రామానికి చెందిన చొప్పరి రామచందర్ ఇటీవల ఇందిరమ్మ గృహాన్ని పూర్తి చేరుకోగా శుక్రవారం నూతన గృహ



ప్రవేశం ముహూర్తం ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా ఇంచార్జి ప్రణవ్ హాజరై ప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తూ ప్రణవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నియోజక వర్గంలో 35 నూతన ఇంటి నిర్మాణాలకు. ప్రోసి డింగ్ తో పాటు మొదటి విడత,రెండవ విడత,చివరి విడత బిల్లులను కూడా అందజేశా మన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ను పంపిణీ చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారని ,దానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను మంజూరీ చేస్తామని ప్రణవ్ తెలిపారు.గతములో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను త్వరలో పంపిణీ చేయబోతున్నామని ,అధికారులను ఆదేశించామని నిరుపేదలైన అర్హులు ఆందోళన చెందవద్దని వివరించారు. ఈ కార్యక్రమములో పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యా శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయని, ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలని సూచించారు. విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం నిర్దేశించుకున్న లక్ష్యంలో కనీసం 80 శాతం పాఠశాలల తనిఖీలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తనిఖీలు నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థితిగతులను నమోదు చేసే సమయంలో వాస్తవ వివరాలనే ఇవ్వాలని, తప్పుడు సమాచారం ఇవ్వవద్దని కలెక్టర్ హెచ్చరించారు. బట్టీ పద్ధతి కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం కలిగేలా ఇంటరాక్టివ్ బోధన జరగాలని, ముఖ్యంగా గణితంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రోజుకు రెండు గంటల పాటు రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచేలా కార్యాచరణ ఉండాలన్నారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండేలా స్పెషల్ క్లాసులు నిర్వహించాలని, పాఠశాలలకు అందజేసిన కంప్యూటర్లను వినియోగిస్తూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పీఎం షేక్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ప్రారంభం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 24 వరకు ప్రతి విభాగంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారం వంటి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనగామ 6వ విభాగంలో తొలి రోజు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 6వ విభాగ ప్రజాప్రతినిధి ఆవుల తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ



సందర్భంగా పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విభాగ అధికారి సంతోష్, బిల్లుల వసూలు అధికారి రవి, ప్రజా ప్రతినిధులు, స్థానికులు కలవేణి రవీందర్, జనగామ మహేందర్, ఆర్‌కే నేత, ఊదరి రవీందర్, సిద్ధ తిరుపతి తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

పట్టణంలో ఫాల్గుణ మాసం తదియ సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మ వారికి ముడుపు సమర్పించారు. మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యంసమర్పించారు. కుంకుమ పూజలు చేశారు. అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం. అమ్మ వారికి ముడుపులు కట్టారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వోడ్నాల లత, గీత, అన్నపూర్ణ, సంధ్య, వనిత, మాధురి, హర్షిణి, అన్నపూర్ణ, రాణి, భాగ్య లక్ష్మి ్మ, పుష్పలత, గంగవ్వ. అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## అల్లం నవ్యశ్రీకి 'నారి శ్రమ శక్తి' పురస్కారం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి సంస్థకు చెందిన జీడీకే-11 గనిలో విధులు నిర్వహిస్తున్న అధికారిణి అల్లం నవ్యశ్రీకి 'నారి శ్రమ శక్తి' పురస్కారం లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న కలకత్తాలో జరిగే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నారు. గనిలో విశేష కృషి, బాధ్యతాయుతమైన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సింగరేణి సంస్థ రామగుండం ప్రాంతాధికారి లలిత్ కుమార్ పేర్కొన్నారు. గనుల ఇంజనీరు స్థాయి నుంచి క్రమంగా ఎదిగి గని నిర్వాహక ధ్రువపత్రం పొందిన నవ్యశ్రీ రక్షణ శిక్షణ కూడా పొందారు. అవసరమైనప్పుడు ఉత్పత్తి పూటలో యంత్ర విభాగం తొలి పూట బాధ్యతలు నిర్వర్తిస్తూ గనిలో ఉత్పత్తి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గనిలో భూభాగ భద్రత పర్యవేక్షణలో విశ్వసనీయంగా పనిచేయడంతో పాటు ప్యానెల్ పనుల నిర్వహణలో సహకరిస్తున్నారు. సాంకేతిక నిపుణులు, పర్యవేక్షకులు తదితరులతో కలిసి సుమారు 200 మంది కార్మికుల పనిని సమన్వయం చేస్తూ ప్రతి పూట సుమారు 300 టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్నారు. భూగర్భ గనుల్లో యంత్రాల నిర్వహణ, భద్రత, వాయు గుర్తింపు, ఉత్పత్తి పర్యవేక్షణ వంటి అంశాలను సమర్థంగా నిర్వహిస్తున్నారు. రక్షణ పక్షోత్సవాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు గుండె స్పందన పునరుద్ధరణ, ప్రథమ చికిత్సలో శిక్షణ పొందారు. మహిళా ఉద్యోగులు సురక్షితంగా పనిచేయడానికి పర్యవేక్షణ చేయడంతో పాటు కార్యాలయ వేధింపుల నిరోధక కమిటీలో సభ్యురాలిగా పనిచేస్తూ చట్టంపై అవగాహన కల్పిస్తున్నారు. భూగర్భ బొగ్గు గనుల్లో ఐదేళ్లపాటు వివిధ స్థాయిలలో పనిచేసిన అనుభవం, ప్రైవేటు రంగ సంస్థలో సేవల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నవ్యశ్రీను రామగుండం ప్రాంతాధికారి అభినందించారు.

## మహిళల ఉపాధి పరిరక్షణకు పోరాటం అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

శ్రామిక మహిళల ఉపాధిపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిస్తూ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం పిలుపునిచ్చింది. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలో సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు తమ మనుగడ, ఆత్మగౌరవం, సమాన వేతనం, సమాన ప్రాతినిధ్యం కోసం సుదీర్ఘ పోరాటం చేసి కొన్ని హక్కులను సాధించుకున్నారని పేర్కొన్నారు. మానవ హక్కులే మహిళల హక్కులు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మార్చి 8ను అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల దినంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం చట్టంలో మార్పులు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రాలు నిధులలో భాగస్వామ్యం కల్పించినప్పుడే అమలు చేసే విధంగా మార్పులు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల నిరుపేద శ్రామిక మహిళల ఉపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు. గృహ కార్మికుల వేతనాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు అసంఘటిత రంగ కార్మికుల హక్కులను అవమానించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారతపై మాటలు చెప్పుకుంటూనే సేవారంగంలోని ఉద్యోగాలను కాంట్రాక్టర్లకు అప్పగించడం ద్వారా పరోక్ష దోపిడీ పెరుగుతోందన్నారు. కార్మిక చట్టాలను కుదించి పని గంటలు పెంచడం, రాత్రివేళల్లో పని చేయాలని ఆంక్షలు విధించడం మహిళల హక్కులను దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు, అశ్లీల ప్రసారాల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణా పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను ఎదుర్కొంటూ మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని, మార్చి 8న జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగమ్మ, విజయలక్ష్మి ్మ, భాగ్యలక్ష్మి ్మ, లక్ష్మి ్మ, పెండ్యాల లక్ష్మి ్మ, దుర్గమ్మ, లక్ష్మి ్మ, కృష్ణవేణి, మధుర, లక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

99 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సుద్దాల గ్రామపంచాయతీలో సర్పంచ్ ఒజ్జ సంపత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను గ్రామాల్లో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఘన వ్యర్థాలను తొలగించడం, కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేవీపీఎస్ నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాఘవపూర్ గ్రామంలోని స్మశాన వాటిక స్థలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటును అడ్డుకున్న కేవీపీఎస్ నాయకులపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్ తీవ్రంగా ఖండించారు. స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని గత వారం రోజులుగా గ్రామస్తులతో కలిసి కేవీపీఎస్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు స్పందించలేదని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్న కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్‌లపై తప్పుడు కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించడం దారుణమని విమర్శించారు. వెంటనే ఆ కేసులను ఉపసంహరించుకుని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని శ్రావణ్ హెచ్చరించారు.

## కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మెంబర్ సెక్రటరీ ఆదేశాల మేరకు శుక్రవారం జగిత్యాల జిల్లా సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బంది, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎరిక్సన్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు గుర్రం కిరణ్, వేముల శ్రీకాంత్ సౌజన్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ నుండి డాక్టర్ శరణ్య, డాక్టర్ మమత , డాక్టర్ అనిల్, ఫిజిషియన్ డాక్టర్ విద్యా ప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీ ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ అవేజ్, డాక్టర్ ఎం. నవీన్ ,క్యాంప్ ఇంచార్జ్ బృందం కంటి పరీక్షలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసిన 18వ వార్డు అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని18వ వార్డు అంబేద్కర్ సంఘం!!నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు!!డాక్టర్ సంజయ్ కుమార్!!ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక కౌన్సిలర్ కూతురు శేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుద్దాల గంగాధర్ ఉప అధ్యక్షుడు బొల్లి రాజయ్య ,పట్టణ నాయకులు క్యాదసు నాగయ్య, శరత్ రావు, సంఘం సభ్యులు సుద్దాల రాజయ్య, నారాయణ, కిషోర్, ప్రశాంత్, దినేష్, విజేందర్, సతీష్, కిరణ్, లవ్ కుమార్, నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## .. ఎన్గల్ ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

### వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటిసి నాగం కుమార్

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో పెద్దమ్మ బోనాల పండుగ శుక్రవారం ఘనంగా వైభవంగా జరిగింది, వేడుకల్లో భాగంగా పోచమ్మ తల్లికి డప్పు చప్పులతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, అలాగే పెద్దమ్మ తల్లికి కూడా బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి పుట్ట బంగారం తీసుకువచ్చారు, పెద్దమ్మ తల్లి జాతరతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ పెద్దమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు లాండె తిరుపతి, ఎదురుగట్ల అజయ్ మాజీ ఉపసర్పంచ్ గసికంటి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రేగుల నారాయణ కోశాధికారి మెండే రాజయ్య కాంగ్రెస్ నాయకులు పల్లి ప్రశాంత్, బాణాల రవీందర్ రెడ్డి, లింగంపల్లి హనుమంతు, లాండె లింగయ్య, గొర్రె సంతోష్, కాతుబండ సత్యం ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు

## పోలీసులపై అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు

చందుర్తి ప్రభాత వార్త




పోలీసులపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం ఉన్నందున చందుర్తి గ్రామ ఆరో వార్డు సభ్యులు మర్రి రమేష్ పలు సోషల్ మీడియా గ్రూపులలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన అన్ని కుల సంఘాల సభ్యులు చందుర్తి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు గురించి గుమి గూడాలని పోస్టులు షేర్ చేయగా అట్టి విషయం తెలుసుకున్న చందుర్తి పోలీసులు శుక్రవారం జరిగే కార్యక్రమంలో ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా కార్యక్రమం సాఫీగా ఏలాంటి అవాంతరాలు జరగకుండా ఉండడానికి అతన్ని కేవలం కౌన్సిలింగ్ కోసం మాత్రమే స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు, ఎవరిని ఎలాంటి అక్రమ అరెస్టులు చేయలేదని . కౌన్సిలింగ్ పిలిచిన వ్యక్తి ఒకరైతే దానికి అదనంగా సంబంధం లేని మరో పదిమంది ఇతర వ్యక్తులు అందరిని అరెస్టు చేసినట్టు పోలీస్ స్టేషన్ ముందు ఫోటోలు దిగి వాటిని పలు సామాజిక మాధ్యమాల్లో పెట్టి ప్రచారం కోసం పొలిటికల్ మైలేజ్ కోసం స్టేషన్ నేమ్ బోర్డు వచ్చే విధంగా ఫోటోలు దిగి, పోలీస్ స్టేషన్ వేదిక గా పోలీస్ వారిని అవమానించే విధంగా చిత్రికరించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరికాదన్నారు, పోలీస్ స్టేషన్ ను వేదికగా చేసుకొని, పోలీస్ లపై ఏలాంటి అసత్య ప్రచారాలు చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా...

సత్తుపల్లి మార్చి 6 ప్రభాతవార్త:

వేంసూరుమండలంకల్లూరుగూడెం గ్రామానికి చెందిన మల్లె కేశవులు ఆదిలక్ష్మి మ్మల కుమారుడుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నూతన వధూవరులు మారేశ్వరరావులక్ష్మి మ్మ హారిక లను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అనంతరం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.. .

## గర్భిణీల, బాలింతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### సర్పంచ్ అంబటి చైతన్య




కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గర్భిణీల, బాలింతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని సర్పంచి అంబటి చైతన్య అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయక నూతన కమిటీని 11 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య అధ్యక్షత వహించి, కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఎంతో దోహదపడుతుందన్నారు. కేంద్రంలో పౌష్టికాహార పంపిణీ, గర్భిణుల, చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, అంగన్వాడీలో అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమన్నారు. ఈ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ, శివంగలపల్లి గ్రామంలోని ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మజిత్ సయ్యద్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పుట్ట రేణుకా, గ్రామ కమిటీ సభ్యులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్



చందుర్తి ప్రభాతవార్త

త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు, చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే 6 రకాల విద్యాసామగ్రిని, పరీక్ష ప్యాడ్స్ ను శుక్రవారంపంపిణీ చేశారు, ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ బండ గ్రామంలో ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు, రానున్న రోజుల్లో ఈ పాఠశాలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, నాయకులు కృషి చేయాలన్నారు, పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ విప్, ఏమ్మెల్యే అది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటకం మల్లేశం, ఉప సర్పంచ్ ఇసాక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు లచ్చి రెడ్డి, మాజీ సర్పంచ్ న్యాత దాసు నాయకులు న్యాత సుమన్, తీపి రెడ్డి కరుణాకర్ రెడ్డి, అజీమ్ అన్వర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీలు

కల్లూరు, మార్చి 06, ప్రభాతవార్త:

పెద్ద కోరుకొండి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీలు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ట పింజర రాము అధ్యక్షతన జరిగాయి. ఈ పోటీలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై రమణయ్య ప్రారంభిస్తూ మన సమాజంలోని దురాచారాలను, మూఢనమ్మకాలను, కుల వివక్షను రూపుమాపటానికి పామరులకు సైతం అర్థమయ్యేలా తన పద్యాల ద్వారా వివరించి 17 వ శతాబ్దంలోనే సామాజిక స్పృహను చాటిన గొప్ప మహనీయుడు వేమన అని అన్నారు..నేటి సామాజిక రుగ్మతలకు అసలైన మందు అని అన్నారు. మధిర మండలంలోని శ్రీబీబీ మాటూరు శీతి(తెలుగు )ఎల్ రవికుమార్ గారు ప్రముఖ రంగస్థలం నటులు కోటిరెడ్డి గారు పాఠశాల ఉపాధ్యాయులు, ఎం వెంకటరమణ , జి సుందర్, బి. మురళీకృష్ణ, జి సక్రాం, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించేప్రోత్సాహాలు

### రాయితీలను యువత సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లా నిరుద్యోగ యువత, స్వయం ఉపాధి పొందాలనుకునే వారు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అధికారులు పిలుపునిచ్చారు. జగిత్యాల ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెంటర్, జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త సహకారంతో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో!!ప్రధాన్ మంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం !!పై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్!!యాదగిరి!!మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఎంఎస్ఎంఈ పాలసీ గురించి వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్!!హాజరై, బ్యాంకు రుణాల పొందే విధానం, దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు అర్హతల గురించి వివరించారు. రిసోర్స్ పర్సన్!!సంతోష్ పిఎంఎంవై, పిఎంఈజీపి పథకాల ద్వారా లభించే సబ్సిడీలు, దరఖాస్తు ప్రక్రియపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈడీసీ మేనేజర్!!శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్!!అక్షయ్!!ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే యువత, ఇప్పటికే వ్యాపార రంగంలో ఉన్న వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అట్టహాసంగా మంథనిజేఎన్టీయూలో ఆవిష్కృత్ సాంకేతిక పండుగ

రామగిరి ప్రభాతవార్త



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కృత్ 2026 సాంకేతిక పండుగ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రెండు రోజుల పాటు జరిగే టెక్ ఫెస్ట్ ను ప్రారంభించారు. టెక్ ఫెస్ట్ సందర్భంగా కళాశాలను ఆరు బ్రాంచ్ ల విద్యార్థులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. టెక్నికల్ ఇవెంట్స్తో పాటు నాన్ టెక్నికల్ ఈవెంట్ ను విద్యార్థులు నిర్వహించారు. రెండు రోజుల పాటు కళాశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలం, కేరింతలతో టెక్ ఫెస్ట్ జరుగుతుంది. టెక్నికల్ ఈవెంట్స్లో విద్యార్థులు నూతన ఆవిష్కరణలను తయారు చేశారు. అలాగే ఆయా బ్రాంచ్ లకు సంబందించిన పరికరాలను సైతం ప్రదర్శనలో పెట్టారు. సింగరేణి సంస్థకు చెందిన మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తమ పరికరాలతో వచ్చి మినేరియాలో భాగంగా విద్యార్థులకు వివరించారు. కమాన్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్ మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, అన్ని బ్రాంచ్ ల అధ్యాపకులు, నాన్టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో సాయంత్రం అన్ని బ్రాంచ్ల విద్యార్థులు ఫ్లాష్మాబ్ లో భాగంగా చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## సింగరేణి జిఎంని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్

సత్తుపల్లి మార్చి 6 ప్రభాత వార్త:

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోనిఎన్టీఆర్ కాలనీ లోని నెలకొన్న వివిధ రకాల సమస్యలను సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ రెహానా కమల్ భాష, బొంతు సుమలత వేణు శుక్రవారం కలిసి వినతి పత్రం అందించారు. ఎన్టీఆర్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కి సంబంధించి కరెంటు, డ్రైనేజి, మట్టి తొలకం, సోలార్ లైట్స్ సమస్యలు పరిష్కరించమని సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి తమ కార్యాలయంలో కలిసివినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు , వార్డ్ కౌన్సిలర్లు జగన్నాథం శ్రీను , హకీమ్, శరత్ చంద్ర , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన డాక్టర్ మట్ట...సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డ్ లో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు.